RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :03 సంచిక :243 18 నవంబర్ 2025 మంగళవారం పేజీలు -8 వెల రూ 5-00

## సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం 45 మంది సజీవదహనం

గల్ఫ్ ప్రతినిధి/హైదరాబాద్ సిటీ/న్యూసనెట్‌వర్క్, నవంబరు : సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉమ్రా యాత్ర కోసం హైదరాబాద్ నుంచి మక్కా వెళ్లిన 45 మంది యాత్రికులు సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరు ప్రయాణిస్తున్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగి, యాత్రికులు సజీవ దహనమయ్యారు. బస్సులో 46 మంది ఉండగా.. ఓ వ్యక్తి మాత్రం తీవ్ర గాయాలతో బయటపడ్డారు. మక్కాలో ఉమ్రా చేసుకొని 440 కి.మీ. దూరంలోని మదీనాకు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. యాత్రికులు గాఢ నిద్రలో ఉండగా.. సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బస్సు, డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్రా యాత్రలో భాగంగా 54 మంది బృందం ఈ నెల 9న హైదరాబాద్ నుంచి జెడ్డాకు వెళ్లింది. ఈ నెల 23 వరకు వివిధ ప్రాంతాలను సందర్శించుకునే విధంగా వారు పర్యటనను రూపొందించుకున్నారు. ఆదివారం మక్కా యాత్రను ముగించుకున్న తర్వాత 46 మంది మదీనాకు బస్సులో బయలుదేరారు. మిగతా 8 మందిలో నలుగురు మక్కాలోనే ఉండగా.. మరో నలుగురు మదీనాకు కారులో వెళ్లారు.

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న 'అక్షర సవాల్' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.
జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను
ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## మళ్లీ హరీష్ ను టార్గెట్ చేసిన కవిత



**హైదరాబాద్, నవంబర్ 17:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గులాబీ పార్టీ ఓడిపోయిన తర్వాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక ట్వీట్ చేశారు. కర్మ వెంటాడిందని ఆ ట్వీట్ లో ఆమె పేర్కొన్నారు. తద్వారా జూబ్లీహిల్స్ ఓటమి గులాబీ పార్టీకి సరైన గుణపాఠం చెప్పిందని ఒక ముక్కలో తేల్చి పడేశారు. జూబ్లీహిల్స్ ఓటమి బాధలో ఉన్న గులాబీ పార్టీని కల్వకుంట్ల కవిత శనివారం మరింత ఇబ్బంది పెట్టారు.. ప్రస్తుతం ఆమె ఉమ్మడి మెదక్ జిల్లాలో పర్యటిస్తున్నారు. రెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించారు.. ఈ సందర్భంగా కవిత విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మరోసారి మాజీ మంత్రి హరీష్ రావు మీద తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాస్తవానికి పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత కల్వకుంట్ల కవిత ప్రధానంగా హరీష్ రావును లక్ష్యంగా చేసుకొని మాట్లాడుతున్నారు. అవకాశం దొరికిన ప్రతి సందర్భంలోనూ కల్వకుంట్ల కవిత ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హరీష్ రావును లక్ష్యంగా చేసుకుని ఆమె పకడ్బందీ స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. స్వయంగా కుటుంబ సభ్యురాలు కావడంతో ఆమెకు అన్ని విషయాల మీద పూర్తిస్థాయిలో - మిగతా5లో

## నెలాఖరులోగా... స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్

**హైదరాబాద్, నవంబర్ 17:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వం జోష్‌లో ఉంది. ఈ ఉత్సాహంతో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. అయితే.. బీసీ రిజర్వేషన్ల అంశం ప్రధాన సవాలుగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. దీంతో, బీసీ రిజర్వేషన్లపై అధికారులు 50 శాతం పరిమితిలోనే ఉండేలా కొత్త నివేదికను రూపొందించారు. ఈ నిర్ణయంపై బీసీల నుంచి వ్యతిరేకత రాకుండా నాయకులకు వివరించాలని సీఎం మంత్రులకు సూచించారు. ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల




ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన తరగతుల) రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్) సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో.. అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు. ఈ న్యాయపరమైన పరిమితిని దృష్టిలో ఉంచుకుని.. మొత్తం 50 శాతం పరిమితిలోనే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా అధికారులు మార్గాలను అన్వేషించారు. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి - మిగతా5లో

# నవీన్ యాదవ్ కు కీలక పదవి...

**హైదరాబాద్, నవంబర్ 17:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన నవీన్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి కీలక పదవి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ విప్ పదవి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. సామాజిక, ప్రాంతీయ సమీకరణాలతో పాటు, యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలనేది కాంగ్రెస్ వ్యూహం. ఈ పదవితో నవీన్ యాదవ్ పలుకుబడి పెరిగి, గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతం అవుతుందని అంచనా. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలకమైన పదవిని కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయనకు ప్రభుత్వ విప్ పదవిని ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రభుత్వ విప్ పదవి రాష్ట్ర మంత్రి హోదాకు సమానమైన గౌరవాన్ని, అధికారాలను కలిగి ఉంటుంది. ప్రభుత్వ



విప్ పదవికి నవీన్ యాదవ్‌ను ఎంపిక చేయడానికి ప్రధానంగా సామాజిక, ప్రాంతీయ సమీకరణాలే కారణమని కాంగ్రెస్

అధిష్టానం భావిస్తోంది. తెలంగాణ ప్రభుత్వంలో ప్రస్తుతం ముగ్గురు విప్‌లు ఉన్నారు. మరో నలుగురిని నియమించుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంది. ఈ ఖాళీలలో ఒకదాన్ని నవీన్ యాదవ్‌కు కేటాయించడం ద్వారా పలు రాజకీయ లక్ష్యాలను చేరుకోవాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో హైదరాబాద్ జిల్లా నుంచి అజారుద్దీన్‌ను మంత్రిగా కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఒకే జిల్లా నుంచి మరో మంత్రి పదవి ఇవ్వడం సాధ్యం కాదని నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్ అధిష్టానం.. విప్ పదవి ద్వారా మంత్రి స్థాయి హోదాను అందించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. నవీన్ యాదవ్ బలమైన బీసీ సామాజికవర్గానికి చెందినవారు కావడం ముఖ్యమైన అంశం. బీసీలకు పాలనలో తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని సందేశం ఇవ్వడానికి ముఖ్యమంత్రి ఈ నిర్ణయానికి మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో యాదవ సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో - మిగతా5లో

## మావోయిస్టు పార్టీకి మరో భారీ దెబ్బ



### లొంగుబాటలో ఆజాద్, రమేష్ - కంకణాల రాజిరెడ్డి కూడా ?

**హైదరాబాద్, నవంబర్ 17:** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ దెబ్బ తగిలే సూచనలు కనిపిసతున్నాయి. నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) %-% సిపిఐ(మా) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న , డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేష్‌తో పాటు వారి క్యాడర్ 20 మంది లొంగిపోతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ సరెండర్ వచ్చే వారం రోజుల్లో జరిగే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ పోలీసులు 'ఆపరేషన్ చెయుత' పేరుతో లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నారు. 2025లో ఇప్పటికే 427 మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో సీనియర్ నేతలు - మిగతా5లో

## తొలుత పంచాయతీలకు ఎన్నికలు...




బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు
డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసే యోచన
సుప్రీం సూచనలు, హైకోర్టు తీర్పు, 3 వేల కోట్లు మురిగిపోయే ప్రమాదం.. వీటి వల్లే నిర్ణయం
కోర్టుల నుంచి స్పష్టత వచ్చాకే ప్రాదేశిక ఎన్నికలు
పాఠ్యపుస్తకాల్లో 'జయజయహే తెలంగాణ'
అందెశ్రీ కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు
గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత బిల్లుకు ఆమోదం
8, 9న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'
ఎస్సారెస్పీ ఫేజ్-2 కెనాల్‌కు దామోదర్‌రెడ్డి పేరు
క్యాబినెట్ భేటీలో నిర్ణయాలు.. సుదీర్ఘంగా భేటీ
ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్నా పోటీకి అర్హులే..
గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, నవంబరు 17 :** సుదీర్ఘకాలంగా సందిగ్ధంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం పూర్తి స్పష్టతనిచ్చింది. ఈ ఎన్నికల ప్రక్రియను త్వరగా చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అయితే గతంలో నిర్ణయించినట్లు ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కాకుండా.. గ్రామ పంచాయతీ ఎన్నికలను తొలుత నిర్వహించాలని తీర్మానించింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు రూ.3 వేల కోట్ల వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది. వచ్చే ఏడాది మార్చిలోపు ఈ నిధులు మురిగిపోయే పరిస్థితి నెలకొంది. అందుకే అప్పటిలోగానే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి, పాలక వర్గాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆ నిధులను రాబట్టాలని మిగతా5లో



## ఖైరతాబాద్ పోలింగ్ కు రెడీ

**హైదరాబాద్, నవంబర్ 17:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుతో వచ్చిన ఉత్సాహంతో మరో ఉప ఎన్నికతో పార్టీ గ్రాఫ్ ను మరింత పెంచాలన్న యోచనలో ఉన్నారు. ఈరోజు ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ లు పార్టీ పెద్దలను కలసి అనుమతి తీసుకునే అవకాశాలున్నాయి. ప్రధానంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం. దానం నాగేందర్ పై ఇప్పటికే అనర్హత వేటు కత్తి వేలాడుతుంది. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు చేరువైనా దానం - మిగతా5లో

## గచ్చిబౌలి లో హైడ్రా కూల్చివేతలు



**హైదరాబాద్:** హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. అయితే ఈసారి వీకెండ్ లో కాకుండా సోమవారం ఉదయమే కూల్చివేతలు చేపట్టడం గమనార్హం. గచ్చిబౌలిలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే ఔట్‌లో సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధరరావు ఆక్రమణలపై పలువురు బాధితులు హై కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గత మంగళవారం సంధ్యా శ్రీధర్ రావు పై తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రహదారులు ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడాన్ని సీరియస్ గా పరిగణించింది. మొత్తం 20 ఎకరాల పరిధిలో వేసిన లేఔట్‌లో 162 వరకు ప్లాట్లుండగా.. అందులోని మెజార్టీ ప్లాట్లు తనవే అనే ఉద్దేశ్యంతో రహదారులు, పార్కులు ఆక్రమిస్తే వ్యవస్థలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించింది. హైడ్రా అందుకే ఆక్రమణలను తొలగించిందని పేర్కొంది. ఒకసారి లే ఔట్ వేస్తే.. అదే కొనసాగుతుందని స్పష్టం చేసింది. సంధ్యా శ్రీధర్ రావు రహదారుల ఆక్రమణలను ఇటీవల హైడ్రా తొలగించిన విషయం తెలిసిందే. ఈ విషయమై సంధ్యా శ్రీధరరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బాధిత ప్లాట్ యజమానులు - మిగతా5లో

## సంపాదకీయం

# కాంగ్రెస్ ఖేల్...ఖతం...

# బైబై... టాటా... గుడ్ బై... గయా

బిహార్ ఎన్నికల చిత్రం స్పష్టమైంది. 243 స్థానాల్లో 203 స్థానాలతో ఎన్డీఏ రికార్డు విజయం దిశగా దూసుకుపోయింది, మహాకూటమి ఖాతాలో 35 సీట్లు మాత్రమే వస్తున్నాయి. 2020తో పోలిస్తే ఎన్డీఏ 70కి పైగా సీట్లు సాధించగా, మహాకూటమికి అంతే నష్టం జరిగింది. కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది, కేవలం 4 సీట్లు మాత్రమే సాధించింది. కాంగ్రెస్ మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. అయితే ఇది కొత్తేమీ కాదు, 2014 నుంచి 2025 వరకు చూస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ఓటమికి అలవాటు పడి ఉంటుంది. అయితే, గత 11 ఏళ్లలో కాంగ్రెస్ ఎన్ని ఎన్నికల్లో ఓడిపోయిందో, ఏయే రాష్ట్రాల్లో ఓడిపోయింది గత 11 ఏళ్లలో మూడుసార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికలు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఇది 11 సంవత్సరాల వ్యవధిలో మూడు పూర్తి సైకిల్స్‌ను కవర్ చేస్తుంది. మొదటి ఎన్నిక- 2014లో 16వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి, అప్పుడు ఏప్రిల్ 7 నుంచి మే 12 వరకు 9 దశల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 543 స్థానాలకు 8,251 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 66.4 శాతం పోలింగ్ నమోదైంది, ఇది అప్పటి వరకు అత్యధికం. ఫలితాల్లో బీజేపీ 282 సీట్లు గెలుచుకుంది, ఇది 272 సీట్ల మెజారిటీ కంటే ఎక్కువ, అయితే కాంగ్రెస్ కేవలం 44 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఈ ఎన్నికల నుంచే కాంగ్రెస్ కేంద్రంలో అధికారం కోల్పోయింది. రెండో ఎన్నిక- 2019లో 17వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి, అప్పుడు ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు 7 దశల్లో పోలింగ్ జరిగింది. ఇక్కడ కూడా 543 సీట్లు ఉన్నాయి. 67.4 శాతం పోలింగ్ జరిగింది. బీజేపీ 303 సీట్లు సాధించగా, కాంగ్రెస్ కేవలం 52 సీట్లు మాత్రమే గెలుచుకుంది. మూడో ఎన్నిక- 2024లో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 7 దశల్లో ఎన్నికలు జరిగాయి. 65.79% ఓటింగ్ జరిగింది. బీజేపీ 240 సీట్లు గెలుచుకోగా, ఎన్డీఏ మొత్తం 293 సీట్లు సాధించింది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకుంది, ఇది 2014 తర్వాత అత్యుత్తమ ప్రదర్శన. ఈ ఎన్నికలు జాతీయ రాజకీయాలను బీజేపీ కేంద్రంగా మార్చాయి, ఇక్కడ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ బలమైన ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది, దేశంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలోనూ, క్షేత్ర స్థాయిలోనూ ఆ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలపైన ఆధారపడి ఉండటంతో హస్తం పార్టీకి ఈ దుస్థితి పట్టింది. అదే కర్ణాటక, తెలంగాణలో జాతీయ పార్టీగానే కాంగ్రెస్ పోటీ చేసి అధికారంలోకి వచ్చింది. కానీ మిగిలిన చోట్ల ప్రాంతీయ పార్టీలు ఇచ్చే సీట్లపైనే ఆధారపడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 2004కు ముందు పరిస్థితులు ఏంటి? 2014 తర్వాత ఏంటి? అన్నది కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూస్తేనే అర్థమవుతుంది. పదేళ్లు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలాన్ని పెంచుకోలేకపోయింది.. నెహ్రూ కాలం నుంచి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలోనూ ఉత్తర్ ప్రదేశ్ లో కాంగ్రెస్ కు మంచి పట్టు ఉండేది. పటిష్టమైన ఓటు బ్యాంకు ఉండేది. కానీ రాను రాను రాహుల్ గాంధీ జమానాకు వచ్చే సరికి ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల్లో తమ పట్టును కోల్పోయింది. ఒకప్పుడు ఈ ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పిడికిలి బిగించి గెలిచేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బీజేపీని తట్టుకోవాలంటే ప్రాంతీయ పార్టీలతో కలసి వెళ్లాలని అనుకోవడమే ఆ పార్టీ తనకు తానే ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి వచ్చింది. కేవలం రాజస్థాన్, మధ్య ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రమే ఒంటరిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మిగిలిన రాష్ట్రాల్లో మాత్రం ప్రాంతీయ పార్టీల మద్దతు కోసం అర్రులు చాస్తుంది. బీహార్ లోనూ కాంగ్రెస్ పార్టీ ఆర్జేడీ బలపడటానికి పరోక్షంగా కారణమయింది. బలమైన కాంగ్రెస్ నేతలు విడిపోయి ప్రాంతీయ పార్టీలు పెట్టుకున్నారు. అది కూడా పార్టీకి ఇబ్బందిగా మారింది. మహారాష్ట్రలోనూ పొత్తులతోనే బరిలోకి దిగింది. ఒకప్పుడు బలమైన నాయకత్వం రాష్ట్రాల్లో ఉండేది. కానీ రానురాను రాష్ట్రాల్లో లీడర్ షిప్ బలహీనంగా మారింది. బీహార్ లోనూ అదే జరిగింది. మహా ఘట్ బంధన్ పేరుతో కూటమి ఏర్పాటు చేసుకున్నప్పటికీ, రాహుల్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పాదయాత్ర చేపట్టినప్పటికీ రాష్ట్రాల్లో బలహీనమవుతుంది. కాంగ్రెస్ బీహార్ లో సింగిల్ డిజిట్ కు పడిపోయినా ఆశ్చర్యం లేదు. ఎంఐఎం కంటే తక్కువ స్థానాల్లో లీడ్ లో ఉంది. అదీ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనే అది మెజారిటీలో కనిపిస్తుంది. నిజానికి బీహార్ లో మోదీ, నితీష్ కుమార్ అంటే నమో కాంబినేషన్ బాగా వర్క్ అవుట్ అయింది. ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలు కూడా బాగా పనిచేశాయి. నితీష్ కుమార్ కు ముఖ్యంగా మహిళల ఓట్లు అనుకూలంగా ఏకపక్షంగా పడినట్లు కనిపిస్తుంది. నితీష్ కుమార్ ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేయడంతో అనేక కుటుంబాలు ఆనందంగా ఉన్నాయి. అలాగే ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు నితీష్ కుమార్ పది వేల రూపాయలు మహిళల ఖాతాల్లో జమ చేయడం కూడా కూటమికి కలిసి వచ్చింది. సీమాంచల్ లో ఆర్జేడీకి పట్టుంది. అలాంటి ప్రాంతంలోనూ బీజేపీ, జేడీయూలు గెలవడమంటే ప్రజలు ఇక ఎన్డీఏ కూటమికి తిరుగులేని విజయాన్ని అందించడానికి సిద్ధమయినట్లు కనిపించింది. ఇక ఎన్డీఏ కూటమి తొలి నుంచి ఒక పద్ధతి ప్రకారం వెళుతుంది. సీట్ల సర్దుబాటులోనూ ఎలాంటి అలకలు, ఇబ్బందులు లేకుండా చూసుకోగలిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ కుమార్ ను ప్రకటించింది. అదే సమయంలో అన్ని సామాజికవర్గాల నేతలను దగ్గరకు తీసుకుని ఓటర్లకు దగ్గరయ్యే ప్రయత్నం ఎన్డీఏ కూటమి చేసింది. ఇక పోల్ మేనేజ్ మెంట్ విషయంలో కానీ, ప్రచారంలో కానీ బీజేపీ కూటమి మహా ఘట్ బంధన్ కంటే ముందంజలో ఉంది. ఆర్జేడీ వస్తే అవినీతి హెచ్చుమీరిపోతుందన్న బీజేపీ అందులోనూ మోదీ పదే పదే చేసిన ప్రచారం ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లింది. అన్నీ కలిసి బీజేపీ కూటమిని కలసి వచ్చినట్లే కనిపిస్తుంది. ఇక మోదీకి తిరుగులేదు. వరసగా ఒక్కొక్క రాష్ట్రంలో కాంగ్రెస్ ను దానికి మద్దతిచ్చే పార్టీలను ఖతం చేస్తూ పోతుంది. దీన్ని బట్టి చూస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. అందుకే రాహుల్ గాంధీ డైలాగ్ లాగానే కాంగ్రెస్ ఖేల్...ఖతం... బైబై... టాటా... గుడ్ బై... గయా అన్న డైలాగు గుర్తుకొస్తుంది

## రోజుకు మినిమమ్ రూ. 3 నుంచి 5 లక్షలు..!

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి దందా..

### ఏసీబీ దాడుల్లో వెలుగులోకి

### డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లోనే పనులు

### ఒక్కరోజు తనిఖీలతోనే రిజిస్ట్రార్ ఆఫీసుల సిబ్బంది బెంబేలు

### ఏసీబీ దాడులు కొనసాగితే మూకుమ్మడిగా సెలవులో వెళ్తామని హెచ్చరికలు

**హైదరాబాద్ :** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమార్కులు ఏకంగా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను సృష్టించి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని ఏసీబీ దాడుల్లో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో కేవలం కొన్ని గంటల పాటు జరిగిన తనిఖీల్లోనే అధికారుల అక్రమ సంపాదన చూసి ఏసీబీ అధికారులు సైతం విస్తుపోయినట్టు తెలుస్తున్నది. కొన్ని కీలక ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని సిబ్బంది స్థానిక రాజకీయ నాయకులు, దళారులు, డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రోజుకు కనీసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అక్రమంగా ఆర్జిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. భూముల రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువ నిర్ధారణ వంటి అత్యవసర పనులకు కూడా సాధారణ ఫీజు కంటే అదనంగా పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తోందని తేల్చారు. ఈ దందా అంతా కూడా కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తులు, డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లోనే అత్యంత పకడ్బందీగా సాగుతోందని తెలుస్తున్నది. ఆఫీసు బయట కూర్చునే కొందరు ప్రైవేట్ వ్యక్తులే లోపల జరిగే ప్రతి లావాదేవీని, రేటును శాసిస్తున్న పరిస్థితి నెలకొందని చెప్తున్నారు. లంచం డబ్బులు ఎక్కడా రికార్డుల్లో కనిపించకుండా, కేవలం కోడ్ భాషలో వ్యవహారాలు నడుపుతూ, లంచం మొత్తం సేకరించిన తర్వాతే పత్రాలు ముందుకు కదిలేలా వారు తమదైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని తనిఖీల్లో తేలింది. దీంతో ఆఫీస్ సిబ్బంది, రిజిస్ట్రేషన్తో సంబంధం ఉన్న వ్యక్తులు కాకుండా ఇతరులను రిజిస్ట్రార్ ఆఫీసుల్లోకి రాకుండా నియంత్రించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

**ఏరియాను బట్టి మారుతున్న లంచాల రేటు..**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్న ప్రాంతాన్ని బట్టి ఈ లంచాల రేటు కూడా మారుతోందని తెలుస్తోంది. నగరాలు, శివారు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూముల రిజిస్ట్రేషన్లలో దోపిడీ మరింత అధికంగా ఉందని చెప్తున్నారు. కొన్నిచోట్ల ఎలాంటి లిటిగేషన్ లేని సాధారణ రిజిస్ట్రేషన్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు లంచంగా తీసుకుంటున్నారని.. మరికొన్నిచోట్ల ఈ మొత్తం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు కూడా చేరిందని పేర్కొంటున్నారు. అంటే, ఒక సామాన్య మధ్యతరగతి వ్యక్తి తన జీవితంలో అతి ముఖ్యమైన ఆస్తిని రిజిస్టర్ చేసుకోవాలంటే, చట్టబద్ధమైన ఫీజుతో పాటు అదనంగా వేల రూపాయలు అక్రమార్కులకు ముట్టజెప్పాల్సిన దుస్థితి ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఏదైనా భూమికి చిన్నపాటి లిటిగేషన్ (వివాదం) ఉన్నా, లేదా నిబంధనల విషయంలో కొంత సడలింపు అవసరమైన పనులు చేయించుకోవాలన్నా పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని.. అలాంటి కేసుల్లో లంచం మొత్తం వేలల్లో కాకుండా ఏకంగా లక్షల రూపాయల్లో ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. అధిక మొత్తంలో లంచం తీసుకుని చట్టాన్ని, నిబంధనలను సైతం పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ అండదండలు ఉన్న కొందరు డాక్యుమెంట్ రైటర్లు, దళారులు ఈ లంచాల దందాను నడిపిస్తూ, వసూలు చేసిన మొత్తాన్ని అధికారులు, సిబ్బందికి పంచుతున్నట్లు తెలుస్తోంది.

**అంతా బయట వ్యక్తులు.. డాక్యుమెంట్ రైటర్లతోనే**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది తమ సొంత కార్యకలాపాలు నిర్వహించడం కంటే, ఈ డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ దళారుల మాటే శిరోధార్యంగా పనిచేయడం ఏసీబీ దాడుల్లో గుర్తించింది. రిజిస్ట్రేషన్ పత్రాలను తయారు చేయడం నుంచి, ఆ పత్రాలను సబ్ రిజిస్ట్రార్ వద్దకు తీసుకెళ్లి సంతకాలు చేయించడం వరకు ప్రతి దశలోనూ ఈ ప్రైవేట్ వ్యక్తులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఒక డాక్యుమెంట్ రైటర్ ఏకంగా తన రోజువారీ సంపాదన లక్షల్లో ఉందని, ఇందులో అధికారులకు ఇచ్చే వాటాయే అధికమని స్వయంగా ఒప్పుకున్నట్లు ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఇది కేవలం ఒక కార్యాలయం పరిస్థితి మాత్రమే కాదని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల శాఖలో ఇదే తరహా వ్యవస్థ పాతుకుపోయిందని తాజా దాడుల ద్వారా స్పష్టమైంది. అయితే, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో, సబ్ రిజిస్ట్రార్ ఇండ్లలో ఏసీబీ దాడులు, తనిఖీలు ఇలాగే కొనసాగితే విధులకు హాజరుకాకుండా మూకుమ్మడిగా సెలవుపై వెళ్తామని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది ఏకంగా ప్రభుత్వానికే హెచ్చరికలు చేస్తుండటం గమనించదగ్గ విషయం.

**అన్నీ సక్రమంగా ఉన్నా ఇచ్చుకోవాల్సిందే..**

చట్టబద్ధంగా, ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా.. లంచం ఇవ్వనిదే అడుగు ముందుకు పడని పరిస్థితి రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నెలకొందని చెప్తున్నారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు అన్నీ సరిగ్గా ఉన్నా, భూమికి ఎలాంటి లిటిగేషన్ లేకపోయినా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముందుగానే లంచం రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వచ్చిన వారు దీని గురించి డాక్యుమెంట్ రైటర్లను అడిగితే, "అన్నీ సరిగ్గా ఉన్నాయి కదా? అని అనుకోవడానికి లేదు. అన్ని పత్రాలు ఉన్నా, ప్రతి రిజిస్ట్రేషన్‌కు కొంత మొత్తం ఇచ్చుకోవాల్సిందే" అనే సమాధానం వస్తోందని అంటున్నారు. ఈ 'కప్పం' కట్టకపోతే ఫైలు ముందుకు కదలదని, చిన్న చిన్న అభ్యంతరాలు పెట్టి రిజిస్ట్రేషన్‌ను రోజుల తరబడి నిలిపివేసే ప్రమాదం ఉందని వారు ముందే హెచ్చరిస్తున్నారని.. పద్ధతి ప్రకారం అంతా ముందే చెప్పి, లంచాన్ని వసూలు చేసి, ఆ తర్వాతే పని మొదలుపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## మకరవిల్లక్కు ప్రారంభం..

# జిల్లా అధ్యక్షులు బయన సంతోష్ కుమార్

**హన్మకొండ, నవంబర్ 17 అక్షర సవాల్:** అఖిల బారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ హన్మకొండ జిల్లా కమిటీ అద్వర్యం లో సోమవారం పవిత్రమైన మండల పూజ, మకరవిల్లక్కు ప్రారంభోత్సవ%శీ% సందర్భముగా జిల్లా అధ్యక్షులు బయన సంతోష్‌కుమార్ ఏ బి ఏ పి జెండా అవిష్కరించారు .అలాగే ఏ బి ఏ పి అద్వర్యములో శబరిమల నారాయణ్ తోడ్ లో జరిగే నిత్య అన్నదానాన్ని శబరిమల వెళ్ళే ప్రతి వక్క అయ్యప్ప స్వామి అన్నదాన మందిరములో అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెరుమాండ్ల శ్రీనివాస్ ,కోషాదికారి ఎనుగల సుదర్శన్ ,పి ఆర్ ఒ గంగారపు బాలరాజు, సభ్యులు కొండా శ్రీనివాస్ ,ప్రవీణ్, ప్రమోద్, బయన మణికంఠ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# నూతన జంటను ఆశీర్వదించిన మంత్రి కొండ సురేఖ

**హనుమకొండ , నవంబర్ 17 అక్షర సవాల్ :** గ్రేటర్ వరంగల్ రెండో డివిజన్ గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లోని భూక్య కమలమ్మ హరి సింగ్ నాయక్ల కుమారుడు రాజేందర్ కోడలు మౌనిక వివాహానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి పట్టు వస్త్రాలు వధూవరులకు అందజేశారు .వీరితోపాటు రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, టీవీ5 యాంకర్ రేచల్ (రజిత), లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్, మంత్రి కొండ సురేఖ గఅంగరక్షకులు జ్యోతి



సునీల్ నాయక్, చుక్కి బాయి చొక్లా నాయక్, భూక్య సునీత మోహన్ నాయక్, బిల్డర్ రాధా రాజు నాయక్, వెంకన్న నాయక్, వినోద్, కోర్ర విమల జట్ మాల్, ప్రమోద్, కేతావత్ సందీప్ కుమార్, లావుడియా శ్రీను నాయక్, మాలోత్ పులి



రాజు, బిక్షపతి, స్వాతి రవీందర్ నాయక్, మను శ్రీ, శ్రీమన్, దీప్తి, విశ్వతేజ్, నవనీత్, చోటు నాయక్, కాంతమ్మ, బుజ్జమ్మ సరూప, అరుణ్, బిక్షు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో నాలుగో రోజు అన్నదాన కార్యక్రమం

**నర్సంపేట,నవంబర్ 17 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్తా అయ్యప్పస్వామి దేవాలయంలో 25వ మండల పూజల వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నది. అన్నదాతలుగా వరంగల్ వాస్తవ్యులు కలకోట వెంకటేశ్వరరావు, వారి కుమారుడు, కోడలు ఫని కుమార్, డా. శీతల్ వ్యవహరించారు. అదే విధంగా సింగిరికొండ సురేష్ విజయ దంపతుల వివాహ పర్వదిన సందర్భంగా 2000 రూపాయలు చెల్లించారని దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల



కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా తెలిపారు.



ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు,ఆలయ పూజారులు,గురుస్వాములు, అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

# హైకోర్టుకు చేరిన మంథని వీధి కుక్కల బెడద వివాదం

-పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మంథని మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు జారీ

-కేసు విచారణను డిసెంబర్ 8వాయిదా వేసిన హైకోర్టు



**మంథని:** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పెద్ద ఎత్తున ఉన్న వీధి కుక్కల బెడద విషయంలో హైకోర్టులో దాఖలు అయిన రిట్ పిటిషన్ పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు న్యాయమూర్తి విచారణ జరిపిన ఈ కేసులో ప్రతివాదిగా ఉన్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు మరియు మంథని మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు జారీ చేస్తూ ఈకేసును డిసెంబర్ 8వ తేదీకి వాయిదా వేసినట్టు మంథనికి చెందిన పిటిషనర్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తెలిపారు.వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వీధి కుక్కలు సైర విహారం చేస్తూ రాత్రి అంతా మొరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా దారిన వెళ్తున్న వారిని కరుస్తూ పలువురిని ఆందోళన గురి చేస్తున్న విషయంతో పాటు మంథని మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డు లోని భగత్ నగర్, ఉస్మాన్ పుర, దొంతుల వాడ, రావుల చెరువు కట్ట, విశ్వ బ్రాహ్మణ వీధి, రజక వాడ లో పెద్ద ఎత్తున కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తు, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వీధి కుక్కల విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు,మంథని మున్సిపల్ కమిషనర్ కు గత ఆగస్టు 12 మరియు 14 తేదీల్లో ఫిర్యాదు చేసిన వీధి కుక్కల అదుపునకు ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకుండ నిర్లక్ష్యం వహించారు.కాగా వీధి కుక్కల అదుపు కోసం ఫిర్యాదు చేసి మూడు నెలలు అయిన మున్సిపాలిటీ తగు చర్యలు తీసుకోకపోవడంతో మంథని మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తో పాటు ఇటీవల 7వ వార్డులో కుక్క కాటుకు గురైన కొల్లూరి సమ్మయ్యతో కలిసి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్టు వారు తెలిపారు.ఈమేరకు సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేనా రెడ్డి రిట్ పిటిషన్ పై విచారణ జరిపి వీధి కుక్కల అదుపులో నిర్లక్ష్యం వహించిన కేసులో ప్రతివాదిగా ఉన్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు, మంథని మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు జారీ చేస్తూ కేసును డిసెంబర్ 8వ తేదీకి వాయిదా వేశారు. కాగా ప్రతివాదుల తరపున మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పుట్ట కృష్ణరెడ్డి వీధి కుక్కల విషయంలో సుప్రీం కోర్టు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందని, అట్టి ఆదేశాల అమలుకు కృషి చేస్తామని, మంథని మున్సిపల్ కమిషనర్ గత నెల 17న విధుల్లో చేరిన కారణంగా పిటిషనర్ ఇచ్చిన వినతిపత్రం తమ దృష్టికి రాలేదని తమ కౌంటర్ లో వివరించారు. పిటిషనర్ తరపున హైకోర్టు సీనియర్ న్యాయవాది కొంగల మోహన్ గౌడ్ తమ వాదనలు వినిపించారు.అయితే ఇప్పటికే వీధి కుక్కల అదుపునకు దేశ స్థాయిలో సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకొని దేశంలో ఉన్న పలు రాష్ట్రాలకు వీధి కుక్కల అదుపు కోసం పలు మార్గదర్శకాలు, ఆదేశాలు ఇటీవల జారీ చేయగా, దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అఫిడవిట్ దాఖలు చేసింది. ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన నోటీసుల మేరకు మంథని మున్సిపల్ పరిధిలో ఇప్పటికైనా వీధి కుక్కల బెడద తీర్చాలని పిటిషన్ దారుడు, హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ జిల్లా అధికారులను కోరారు.

## ఓట్ చోరికి వ్యతిరేకంగా గాంధీ భవన్ లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం



ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్న జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి యూత్ కాంగ్రెస్ నివాళులు. ఓట్ చోరికి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ సభ్యుల నినాదాలు..

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...**

దేశ వ్యాప్తంగా ఓట్ చోరి ఏ విధంగా జరుగుతుందో రాహుల్ గాంధీ నిరూపించారు. ఎన్నికల కమిషన్ దానిని ఎందుకు చూపెట్టలేక పోయింది బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరికి పాల్పడుతోంది.దేశ వ్యాప్తంగా ఓట్ చోరీ పై ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో దీర్ఘకాలిక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసిన వారసత్వం ఉన్న పార్టీగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలుపుతుంది. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి శక్తివంతంగా పని చేయాలి దేశ వ్యాప్తంగా ఓట్ చోరి నిరసనలు ఉధృతం చేయాలి ఇది మన బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజలకు అవగాహన కల్పించాలి.ప్రభుత్వ విధానాలు ఇంటింటికి తీసుకోపోవాలి ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు అనేక రకాలుగా ఆరోపణలు చేసిన మన పై నమ్మకంతో గెలిపించారు.ప్రజల విశ్వాసాన్ని నమ్మకం తో గెలిచాంసౌదీ అరేబియా బస్సు ప్రమాదం లో 42 మంది మృతి చెందారు.. అందులో 16 మంది హైదరాబాద్ వారు ఉన్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది. ఎన్నారై అడ్వైజరీ కమిటీ వినోద్ ఆ చర్యల్లో ఉంది.వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేస్తున్న వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

## సింగరేణి సీఎండీ ఆఫీస్ ముట్టడికి కవిత పిలుపు



**ఖమ్మం జిల్లా, నవంబర్ 17:** డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. ఈరోజు (సోమవారం) సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కొట్లాడుతున్నామన్నారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు.సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

# చంద్రయాన్ 3 దిశగా అడుగులు

### 2027లో గగన్ యాన్

**బెంగళూరు, నవంబర్ 17:** చంద్రుడి నుంచి మట్టి శాంపిల్స్ తీసుకువచ్చేందుకు 2028లో చంద్రయాన్%–%4 మిషన్ ను చేపట్టనున్నట్టు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. 2035 నాటికి భారత్ సొంత స్పేస్ స్టేషన్ను కూడా నిర్మించుకోనుందని ప్రకటించారు. 2027లో చేపట్టే గగన్ యాన్ మానవ సహిత అంతరిక్ష యాత్ర షెడ్యూల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 7 రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది చేపట్టే ప్రయోగాల్లో పూర్తి స్వదేశీ పరికరాలతో రూపొందించిన పీఎస్ఎల్వీ రాకెట్, ఒక కమర్షియల్ కమ్యూనికేషన్ శాటిలైట్ మిషన్, మరికొన్ని పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ మిషన్లు కూడా ఉన్నాయని తెలిపారు. చంద్రయాన్%–%4 మిషన్ కు కేంద్రం ఆమోదం తెలిపిందని, ఇది ఇస్రో చరిత్రలోనే అత్యంత క్లిష్టమైన మిషన్గా నిలుస్తుందన్నారు. 2028లో ఈ మిషన్ను చేపడతామన్నారు. ప్రస్తుతం చంద్రుడి నుంచి మట్టి శాంపిల్స్ను తీసుకురాగలిగే సత్తా అమెరికా, రష్యా, చైనాకే ఉందని, ఈ మిషన్ సక్సెస్ అయితే భారత్ వాటి సరసన చేరుతుందన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై వాటర్ ఐస్పై అధ్యయనం కోసం జపాన్ ఏరోస్పేస్ ఎక్స్ ప్లొరేషన్ ఏజెన్సీతో కలిసి 'లూపెక్స్' మిషన్ కూడా చేపట్టనున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా, తదితర దేశాల నేతృత్వంలోని ఐఎస్ఎస్, చైనాకు చెందిన తియాంగాంగ్ స్పేస్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని, భారత్ కూడా 2035 నాటికి సొంత స్పేస్ స్టేషన్ ను ఏర్పాటు చేసుకోనుందని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే పనులను ప్రారంభించామన్నారు. 2028 నాటికల్లా తొలి 5 మాడ్యూల్స్ను కక్ష్యలోకి చేరుస్తామన్నారు. మానవ సహిత మిషన్ చేపట్టడానికి ముందు నిర్వహించే మానవ రహిత మిషన్ల షెడ్యూల్



ను మాత్రమే మార్చామన్నారు. వీటిని ఈ ఏడాదిలోనే పూర్తి చేస్తామని, షెడ్యూల్ ప్రకారం 2027లో మానవ సహిత మిషన్ ఉంటుందన్నారు. 2040 నాటికి చంద్రుడిపైకి భారత ఆస్ట్రోనాట్లను పంపే దిశగా పని చేయాలని ప్రధాని మోదీ ఇస్రోకు సూచించారని తెలిపారు.గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ఇండియాకు ప్రస్తుతం 2 శాతం వాటా (8.2 బిలియన్ డాలర్లు) ఉందని, 2030 నాటికి దీనిని 8 శాతం(44 బిలియన్ డాలర్లు)కు పెంచాలని టార్గెట్ పెట్టుకున్నట్టు నారాయణన్ తెలిపారు. ప్రస్తుతం గ్లోబల్ స్పేస్ ఎకానమీ 630 బిలియన్ డాలర్ల మేరకు ఉందని, 2035 నాటికి ఇది 1.8 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. దేశంలో కొన్నేండ్ల క్రితం స్పేస్ సెక్టార్ లో కేవలం 3 స్టార్టప్ లే ఉండేవని, కేంద్రం 2020లో తెచ్చిన సంస్కరణల ఫలితంగా 450 ఇండస్ట్రీలు, 330 స్టార్టప్ లు ఇప్పుడు యాక్టివ్ గా పని చేస్తున్నాయన్నారు. డిమాండ్ కు తగ్గట్టుగా వచ్చే మూడేండ్లలో స్పేస్ క్రాఫ్ట్ ల ఉత్పత్తిని కూడా మూడు రెట్లకు పెంచుతామన్నారు.

# దమ్మాయిగూడలో చైన్ స్నాచింగ్

**సికింద్రాబాద్:** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనం జరిగింది. దమ్మాయిగూడ వద్ద రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న స్వరూప అనే మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును అపహరించుకొని దుండగులు పరారయ్యారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు నడుచుకుంటూ వెళు న్న మహిళ మెడలో ఉన్న మంగళసూత్రాన్ని లాక్కొని ఊడాయించినట్లు కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. స్వరూపాన్ని మహిళ ఇళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ ఇంట్లో పనిచేసే బయటకు వెళు ండగా ఒక్కసారిగా వెనక నుండి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బంగారు గొలుసును లాక్కెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరును పరిశీలించి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు

## రాగి గనిలో కూలిన వంతెన..

### 32 మంది మృతి!

**న్యూఢిల్లీ:** కాంగోలో ఘోర విషాదం చోటుచేసుకుంది. లువాలాబా ప్రావిన్స్లోని కలాండో రాగి గనిలో వంతెన కూలిపోవడంతో 32 మంది కార్మికులు మృతి చెందారని సమాచారం. కాల్పుల శబ్దం వినిపించడంతో కార్మికులు ఇరుకైన వంతెనపై పరుగులు తీస్తుండగా అది కుప్పకూలిందని అధికారులు తెలిపారు. ఘటన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. లక్షలాది మందికి ఉపాధి ఇస్తున్న ఈ మైనింగ్ ప్రాంతంలో భద్రతా చర్యలు సరిగ్గా లేవని గని కార్మికులు ఆరోపించారు.

## ఇమ్మిడి రవికి ముందు నుంచే క్రిమినల్ మెంటాలిటీ

**హైదరాబాద్:** ఇమ్మడి రవి మహారాష్ట్రలో ప్రహ్లాద్ కుమార్ అనే పేరుతో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు తీసుకున్నాడు. ఇమ్మడి రవికి ముందు నుండే క్రిమినల్ మెంటాలిటీ ఉందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. కరేబియన్, ఫ్రాన్స్, దుబాయ్, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్ దేశాలలో తిరుగుతూ వెబ్సైట్స్ డిజైన్ చేస్తూ సినిమాలు అప్లోడ్ చేసేవాడు. 2019లో ఐ బొమ్మ వెబ్సైట్ను తెరిచి 110 డొమైన్లతో ఆపరేట్ చేసేవాడు. ఇమ్మడి రవి వెనకాల ఎవరున్నారు అనేది లోతుగా విచారణ చేస్తామని అయన అన్నారు.

## 46 మంది లో 18 మంది మహిళలు, 18పురుషులు, పది మంది చిన్నారులు

**హైదరాబాద్:** తఫ్సీర్ ఇక్బాల్ జాయింట్ సీపీ సౌదీలో జరిగిన రోడ్డు ప్రమాదంపై హైదరాబాద్ జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ వివరాలు వెల్లడించారు. హైదరాబాదు నుండి నాలుగు ఏజెన్సీల ద్వారా మొత్తం 54 మంది వెళ్లారు.. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో వీళ్లంతా ఉన్నారు. లి 46 మందిలో ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. లి 18 మంది మహిళలు, 18 మంది పురుషులు, పదిమంది చిన్నారులు ఈ ఘటనలో చనిపోయారని అన్నారు. ప్రాణాలతో బయటపడ్డ షోయబ్ అన్న యువకుడి పరిస్థితి గురించి ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. సౌదీలోని ఇండియన్ అంబాసి నుండి టీం సంఘటనా స్థలానికి వెళ్ళింది. ఏ ఆసుపత్రిలో బాధితులు ఉన్నారో చెక్ చేస్తున్నారు. 54 మందిలో 46 మంది బస్సులో వెళ్లగా మరో నలుగురు మక్కాలో ఉండిపోయారు, మరో నలుగురు కారులో బయలుదేరారు.

# ఫ్యాన్సీ నెంబర్ల కోరే వారికి షాక్

**హైదరాబాద్, నవంబర్ 17:** కొత్త వాహనాలకు ఫ్యాన్సీ నంబర్లు కావాలనుకునే వారికి తెలంగాణ సర్కార్ షాక్ ఇచ్చింది. ప్రత్యేక నంబర్ల రిజర్వేషన్ ఫీజులను మూడు రెట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా 9999, 0009, 6666 వంటి నంబర్లకు ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ పెంపుతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా. కాగా, ఆన్‌లైన్ దరఖాస్తు, వేలం విధానంలో ఎలాంటి మార్పు లేదు.కొత్త వాహనాలు కొనుగోలు చేసి వాటికి ఫ్యాన్సీ నంబర్లను రిజర్వ్ చేసుకోవాలనుకునే వారికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ భారీ షాక్ ఇచ్చింది. ప్రత్యేక నంబర్ల రిజర్వేషన్ రుసుములను ఏకంగా మూడు రెట్లు వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 'మోటారు వెహికిల్స్ రూల్స్–1989'లోని నిబంధన 81కి సవరణ చేస్తూ రవాణా శాఖ శనివారం జీవో 77ను జారీ చేసింది. గతంలో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో.. ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఇందులో ప్రత్యేక నంబర్లకు చెల్లించాల్సిన కొత్త రేట్లను స్పష్టంగా వెల్లడించింది. ఈ పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు.ముఖ్యమైన, అత్యధిక డిమాండ్ ఉన్న ఫ్యాన్సీ నంబర్ల రిజర్వేషన్ ఫీజులు భారీగా పెరిగాయి. 9999 నెంబర్‌కు గతంలో రూ. 50 వేలు ఉండగా.. ఇప్పుడు రూ. 1.50 లక్షలకు పెంచారు. 0009.0001 నెంబర్‌కు గతంలో రూ. 50వేలు ఉండగా..





ప్రస్తుతం రూ. లక్షకు పెంచారు. 6666 నెంబర్‌కు గతంలో రూ. 30 వేలు ఉండగా.. ప్రస్తుతం రూ.లక్షకు పెంచారు. 99, 999, 3333, 4444, 5555, 7777లకు: రూ.50 వేలు 5, 6, 7, 123, 333, 1234, 2727, 3456, 6789, 8888 నంబర్లకు: రూ.40 వేలు 3, 111, 234, 5678, 1818, 1999 నంబర్లకు: రూ.30 వేలు 2, 4, 8, 77, 786, 1233, 4567, 4777 వంటి నంబర్లకు: రూ.20 వేలు ఇతర నంబర్లకు(కార్లు,, ఇతర వాహనాలు): రూ.6 వేలు ఇతర నంబర్లకు(బైకులకు): రూ.3 వేలు ఈ భారీ పెంపుదల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా. ఫ్యాన్సీ నంబర్ల కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ధరల పెంపు సరైనదేనని రవాణా శాఖ వర్గాలు చెబుతున్నాయి.ప్రత్యేక నంబర్లకు దరఖాస్తు, వేలం విధానంప్రత్యేక నంబర్లను కేటాయించే విధానంలో ఎటువంటి మార్పు లేదు, కానీ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా జరుగుతుందిని అధికారులు వెల్లడించారు.వాహన యజమానులు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తులను తప్పనిసరిగా **www.transport.telangana.gov.in** అనే అధికారిక పోర్టల్ ద్వారానే సమర్పించాలి.ఒకే ఫ్యాన్సీ నంబర్ కోసం ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన పక్షంలో, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఆన్‌లైన్ బిడ్డింగ్ (వేలం) నిర్వహిస్తారు.వేలంలో అత్యధిక మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధపడిన వారికి ఆ నంబరు కేటాయించబడుతుంది.ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో పాల్గొని, నంబరు గెలవని వారికి వారు చెల్లించిన రిజర్వేషన్ రుసుములో 10 శాతం మినహాయింపు ఉంటుంది. మిగిలిన మొత్తం రీఫండ్ చేయబడుతుంది.ప్రత్యేక నంబరు కేటాయించిన తర్వాత, వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. అనంతరం యజమాని 15 రోజుల్లోగా రిజిస్ట్రేషన్ కోసం వాహనాన్ని రవాణా కార్యాలయంలో చూపించాల్సి ఉంటుంది.నిర్దేశించిన 15 రోజుల గడువులోగా వాహనాన్ని చూపించడంలో విఫలమైతే, ప్రత్యేక నంబరు రిజర్వేషన్ రద్దవుతుందని రవాణా శాఖ స్పష్టం చేసింది. చెల్లించిన ఫీజు తిరిగి చెల్లించబడదు.ఈ కొత్త జీవోతో ఫ్యాన్సీ నంబర్ల కోసం పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయం సమకూరనుంది.

# కవితపై అవినీతి బాణం ఎక్కుపెట్టిన బీఆర్ఎస్..

### లిక్కర్ స్కాంలో పాత్రపై ధ్రువీకరణ!

**హైదరాబాద్, నవంబర్ 17:** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తనయ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు భారీగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచారని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో హరీశ్‌రావు%–%కవిత మధ్య వార్ మరోసారి చర్చనీయాంశమైంది. తెలంగాణ రాజకీయాలను వేడెక్కించింది. కవిత మెదక్‌లో చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. తెలంగాణను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ అని.. కానీ కవిత కారణంగానే పార్టీ నష్టపోయిందని బీఆర్ఎస్ నేత మల్లికార్జునగౌడ్ సంచలన ఆరోపణ చేశారు. కవిత అక్రమ సంపాదనపై నిగ్రహం లేకుండా వ్యవహరించడంతో, 'కుటుంబ పాలన' ముద్రను బీఆర్ఎస్ తొలగించవలసిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.





కవిత వ్యవహారమే పార్టీని భ్రష్టు పట్టిందని ఆరోపించడం ఇప్పటి రాజకీయ దృశ్యాన్ని కలవరపరిచింది. తన మాటల్లో 'పార్టీలో అవినీతిని కవిత నవీకరించిందని, హరీశ్‌రావుపై కూడా ఆరోపణలు చేయడం ద్వారా కుటుంబంలోనే విభేదాలు పెరిగాయా?' అన్న సందేహం మిగిలింది.బీఆర్ఎస్ ప్రెస్‌మీట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు విమర్శలతో విరుచుకుపడుతున్నారు. "పార్టీలోనే దొంగలు ఉన్నారు", "హరీశ్ రెంటు నుంచి కోట్లకు వెళ్లాడు", "అదే నోరు అప్పటి ఆరోపణలకు ఉండలేదా?" వంటి ప్రశ్నలు వేస్తున్నారు. 'లిక్కర్ స్కాం నిజమైతే గత ధర్నాలు, నిప్పు%–%సద్దుల్లో నిజమెక్కడ?' అనే వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇవి పార్టీ నైతికతను ప్రశ్నిస్తున్నాయి. పార్టీలో ఉన్నప్పుడు పూజలు, బైటకు వెళితే నిందలా అని నిలదీస్తున్నారు. కార్టూను స్టైల్‌లో "సారుంకారు= ఇక రారు" మీమ్స్ పోస్టు చేస్తున్నారు.బీఆర్ఎస్ ముఖ్య నాయ్కత్వంపై లిక్కర్ స్కాం జరగలేదని ఆరోపించారు. కానీ ఇప్పుడు కవిత విషయంలో స్కాం జరిగిందని, కవిత స్కాం చేసిందని ధ్రువీకరిస్తున్నారు. అందుకే పార్టీ నాశనం అయిందని, పేర్కొంటున్నారు. కుటుంబ పాలనపై ప్రతిపక్ష విమర్శలకు కవిత వ్యవహారమే బలంగా మారింది.

## ప్రతి రోజు 100 టన్నుల
# తడి చెత్త సేకరణ లక్ష్యం

**నగర మేయర్ గుండు సుధారాణి**

**బయో మిథనైజేషన్ ట్రయల్ రన్ ను కమిషనర్ తో కలిసి పరిశీలించిన మేయర్...**

**నగరం లో 5 ప్రాంతాల్లో యూనిట్ ల ఏర్పాటు...**

**హనుమకొండ ప్రతినిధి , నవంబర్ 17 అక్షర సవాల్:** ప్రతి రోజు 100 టన్నుల తడి చెత్త సేకరణ లక్ష్యం గా శానిటేషన్ సిబ్బంది పని చేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వర్మీ.కంపోస్ట్ యూనిట్ లో బయో మిథనైజేషన్ ప్రక్రియ లో భాగం గా ఏర్పాటు చేసిన ట్రయల్ రన్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరానికి సంబంధించి సానిటేషన్ విధానంలో సుస్థిరమైన మార్పును తీసుకురావడానికి ఐదు బయో కంపోస్టు యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా స్థాపిత యూనిట్ పనితీరు పరిశీలనలు భాగంగా ట్రయల్ రన్ ను నిర్వహించడం జరుగుతుందని మిగతా నాలుగు యూనిట్ లు భీమారం, వాటర్ ట్యాంక్, నయీమ్ నగర్ ఓల్డ్ మార్కెట్, దేశాయి పేట ఫిల్టర్ బెడ్, కీర్తి నగర్ లో ఓపెన్ ప్లేస్ పోతన నగర్ లో లాండ్రోమార్ట్ పక్కన గల స్థలం ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, నిర్దేశించిన ప్రాంతాలలో విజయవంతంగా కొనసాగడానికి వాటికి అవసరమైన తడి చెత్తను ఏ విధంగా సేకరించాలి, ఒక యూనిట్ కు ఎంత మంది సిబ్బంది అవసరం ఉంటుందో, ఎంత కంపోస్ట్ ఉత్పత్తి అవుతుంది,ఏర్పడ్డ



కంపోస్ట్ ను ఏ విధంగా విక్రయించాలి అనే అంశాల గురించి పరిశీలించి అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని, మిగతా నాలుగు చోట్ల ఏర్పాటు చేస్తూన్న యూనిట్ లకు తడి చెత్త ను అందజేసేలా చూడడంతోపాటు తడి చెత్త సేకరణకు ప్రత్యేకంగా స్వచ్ఛ ఆటోకు ఒక బిన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా తడి చెత్తను అందించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడాలని, ఇందుకోసం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) వారి సహకారంతో ప్రతి ఆటోకు ఒక



వాలంటీర్ ను జత చేసి కంపోస్టు యూనిట్లు, బయోమిథనైజేషన్ ప్లాంట్ లు స్థిరీకరించబడి రాంపూర్ డంప్ యార్డ్ కు జీరో వేస్ట్ వెళ్ళడం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. బాల సముద్రం మార్కెట్ లో సుమారు 100 టన్నుల సామర్థ్యం గల బయో మిథనైజేషన్ ప్లాంట్ ల ఏర్పాటు కోసం జవాన్ లు సానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన కలిగించి ప్రతిరోజు దాదాపు 100 మెట్రిక్ టన్నుల తడి చెత్తను అందించవలసి ఉంటుందని వీటివల్ల కార్పొరేషన్ పర్యావరణ సహిత, ప్లాస్టిక్ రహిత కార్పొరేషన్ గా రూపాంతరం చెందుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ మహేందర్ ఏఈ సంతోష్ సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



**నెక్కొండ, నవంబర్ 17 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ వాస్తవ్యులు ప్రజాదర్బార్ నెక్కొండ మండల జర్నలిస్ట్ పొనకంటి రమేష్ తండ్రి పొనకంటి చెన్నమల్లు ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న నర్సంపేట భారాస మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి లక్ష్మీ శ్యామ్ రెడ్డి చొరవతో,నాగారం భారాస గ్రామ శాఖ అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్ రెడ్డి నేతృత్వంలో జర్నలిస్ట్ కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబానికి అండగా ఉంటామని దైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారి వెంట బిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ అటికె సుభద్ర-బీరస్వామి,మాజీ వార్డు సభ్యులు తెప్ప సహదేవ్ సీనియర్ నాయకులు ఉండ్రాతి నాగయ్య,ఎమ్మ బాల కట్టయ్య, పిట్టల రమేష్, పొనకంటి వెంకటయ్య, పొనకంటి స్వామి,దుర్గం వెంకన్న, కరెంట్ హెల్పర్ ఉండ్రాతి గోపాల్ కుటుంబ సభ్యులు పొనకంటి వెంకన్న ఉన్నారు.

## మండలంలో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు

**- విజేతలకు బహుమతులు అందజేత**





**మంగపేట, నవంబరు17, అక్షర సవాల్:**మండల కేంద్రంలోని మంగపేట కమలాపురం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మేర యువ భారత్ వరంగల్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు ఈ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిని పొదెం మేనక విజేతలకు ట్రోఫీ లను బహుమతులుగా అందజేసి మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఉత్సాహంతోపాటు ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తారు ఈ కార్యక్రమంలో వానవాసి కళ్యాణ్ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఠాగూర్ కేంద్ర సింగ్ వానవాసి ములుగు జిల్లా సంయోజక్ మేర యువ భారత్ ములుగు జిల్లా బ్లాక్ కోఆర్డినేటర్ పెండ్యాల దశరథం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ములుగు మెంబర్ ఇప్పలపెల్లి రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మణి యాడి సొసైటీ సర్వ సభ్య సమావేశం....

**వరంగల్, నవంబర్ 17 అక్షర సవాల్:** ధర్మని యాడి బెన్ వెల్ఫేర్ సొసైటీ 3 వ సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. సోమవారం జరిగిన ఈ సమావేశానికి బానోత్ నాగమణి అధ్వర్యంలో సమావేశ కార్యక్రమం జరగడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుండి వెల్ఫేర్ సొసైటీ గా ఏర్పడి 100 మంది సభ్యులతో కూడిన సొసైటీ ఏర్పాటు చేసుకొని మహిళా సంఘాలుగా ఏర్పడి ఇప్పటివరకు 23 లక్షల రూపాయలు జమ చేయడం జరిగినది ఈ యొక్క మూడు సంవత్సరాల లో సేవా కార్యక్రమం చేసుకుంటూ మహిళలు గోర్ బంజారా జాతికి ఆదర్శంగా నిలుస్తున్నటువంటి గోర్ బంజారా రంగసాయిపేట మహిళలకు అభినందనలు తెలిపారు. 15 కాలనీల నుండి 500 కుటుంబాలు బంజారా కుటుంబాలు నివాసం



ఏర్పరచుకొని ఉన్నారు కావున వారికి ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసే విధంగా ఉన్నతాధికారులు ఏర్పాటు చేయాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో భూక్య అనుష గుగులోత్



సోనాబాయ్ బానోతు సువర్ణ అజ్మీర రజిత బానోత్ తారా జ్యోతి బోడ కళ్యాణి బానోత్ విజయ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**హనుమకొండ , నవంబర్ 17 అక్షర సవాల్:** హన్మకొండ నగరం భీమారంలోని దుర్గామాత ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఆరే రవీందర్ రెడ్డి- పద్మ దంపతులు, కమలాపురం అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ జానకి రామయ్య, అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ నిర్వహకులు విలాసారపు వీరస్వామి చేతుల మీదుగా అంగర వైభవంగా నిర్వహించారు.18 మెట్లను పూలతో అలంకరించి... కర్పూర దీపాలు వెలిగించి పడి పూజ చేశారు. కన్నులపండువగా మహా పడిపూజ జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప కీర్తనలతో బీమారం ప్రాంతమంతా మార్మోగింది.అనంతరం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అరె రవీందర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ 2025 లో దుర్గామాత ఆలయంలో తన చేతుల మీదుగా మొదటి అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

## ప్రమాదాలకు నివారణ ఒక్కటే మార్గం


**- వ్యక్తిగత భద్రతలను పాటించాలి**

**- మంగపేట ఎస్సై టీవీ ఆర్ సూరి**




**మంగపేట, నవంబరు17, అక్షర సవాల్:**మూడు రోజులుగా చలి తీవ్రత పెరగడంతో రోడ్లన్నీ పొగ మంచుతో కప్పబడి ఉండడం వలన మండల కేంద్రంలోని ప్రజలు వాహనాలపై తెల్లవారుజామున ప్రయాణం చేయకపోవడమే సురక్షితమని మంగపేట ఎస్సై టీవీ ఆర్ సూరి అన్నారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై సూరి మాట్లాడుతూ ప్రధాన జాతీయ రహదారిపై వాహనాలు కలిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రమాదాలకు నివారణ ఒక్కటే మార్గం ప్రయాణించే సమయంలో వాహనదారులు వ్యక్తిగత భద్రతలను పాటిస్తూ ప్రమాదాలను నివారించి పోలీస్ శాఖ వారికి సహకరించాలని సూచించారు.

## నెక్కొండలో వృద్ధుడు అదృశ్యం



**నెక్కొండ, నవంబర్ 17 అక్షర సవాల్:** నెక్కొండ మండలానికి చెందిన వడ్డూరి సమ్మయ్య (75) అనే వృద్ధుడు రెండు రోజులుగా కనిపించడం లేదని ఆయన కుమారుడు వడ్డూరి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.మహేందర్ తెలిపారు. ఎవరికైనా ఈ వ్యక్తి కనిపించినట్లయితే వెంటనే నెక్కొండ పోలీస్ స్టేషన్ నంబర్లకు 8712685236, 8712685026,కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్లు 9951533139, 6303520667లకు సమాచారం అందించాలని తెలిపారు. వృద్ధుడు చివరిసారిగా సాధారణ దుస్తుల్లో కనిపించినట్లు తెలిపారు.

## పొగమంచు కారణంగా
# రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయకండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ క్రైమ్, నవంబర్ 17 అక్షర సవాల్:** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచింస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ప్రభుత్వ మొండి వైఖరిలో ఆంతర్యం ఏమిటి**

**- సొసైటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**- జిల్లా ఉపాధ్యక్షులుగా గాజుల ఈశ్వర్**



గాజుల ఈశ్వర్ గౌడ్ రావుల శ్రీను గౌడ్ లోడే శ్రీను గౌడ్ నక్క యాకయ్య గౌడ్

**మంగపేట, నవంబరు17, అక్షర సవాల్:**జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాసభలో ములుగు జిల్లా నూతన కమిటీలో మంగపేట మండలం నుండి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా గాజుల ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యులుగా రావుల శ్రీనివాస్ లోడే శ్రీనివాస్ నక్క యాకయ్య లు నియమితులయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ లో కల్లు గీత కార్మిక సోసైటీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు కల్లు గీత కార్మికుల హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా నిరంతరం కృషి చేస్తానన్నారు కల్లు గీత వృత్తితో బ్రతుకుతూ 50 సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికునికి వృత్తి పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు కల్లు గీత కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధమై ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కల్లు గీత కార్మికులకు పిలుపునిచ్చారు.

## నిరుపేదల స్వంతింటి కల సాకారం



**నెక్కొండ, నవంబర్ 17 అక్షర సవాల్:** నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సోల్లెటి జయమ్మ%-%విజయ్ దంపతులు నిర్మాణం పూర్తి చేసుకున్న తమ కొత్త ఇంటికి సోమవారం గృహప్రవేశం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా సొంతింటి కల కోసం ఎదుచూసినా ఫలితం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల నెరవేరుతుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గృహప్రవేశ కార్యక్రమంలో సూరిపల్లి సొసైటీ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మందుల కవిరాజ్,రాచకొండ వెంకన్న, పోశాల సుధాకర్, రాజు, నవీన్, ఉపేందర్, కట్టయ్య, సంతోష్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ కు కీలక పదవి...

- మొదటి పేజీ తరువాయి

ఉండటం కూడా మరో కారణంగా తెలుస్తోంది. ఇంతకాలం గ్రేటర్ పరిధి నుంచి ఆ సామాజిక వర్గానికి చెందిన బలమైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో లేరు. ఇప్పుడు నవీన్ యాదవ్ విజయం సాధించి, ఎమ్మెల్యేగా ఎన్నికవడం ద్వారా ఆయనకు విప్ పదవి ఇవ్వడం వల్ల యాదవ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీలో అత్యధిక ప్రాధాన్యం దక్కినట్లు అవుతుంది. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు, భవిష్యత్తు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లోని యాదవ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడానికి ఈ నిర్ణయం వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని అధిష్టానం అంచనా వేస్తోంది.ప్రభుత్వ విప్ హోదా కేవలం శాసనసభ వ్యవహారాలకే పరిమితం కాదు. ఈ హోదాతో నవీన్ యాదవ్‌కు నగరంలోని ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు, అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో నేరుగా సమావేశాలు నిర్వహించేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, విప్ హోదాకు ఉండే అధికారం, అధికారిక వాహనం, కార్యాలయం, ఇతర ప్రోటోకాల్ సౌకర్యాలు నగరంలో ఆయన పలుకుబడిని పెంచుతాయి. ఈ పదవి ద్వారా నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు, యాదవ సామాజిక వర్గంతో కాంగ్రెస్ బంధాన్ని పటిష్టం చేసేందుకు వీలుంటుందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి నిర్ణయంపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.ఓటమి నుంచి పాఠాలు 4 సార్లు ఓడిపోయినా.. పోరాటం ఆపలేదు. మళ్లీ బరిలో నిలిచాడు. కసిగా పోరాడి, గెలిచాడు. ఆయనే నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్ సాధించడం నుంచి.. 25 వేల మెజార్టీతో గెలిచే వరకూ ప్రతిదీ పోరాటమే. 16 ఏళ్ల రాజకీయ జీవితంలో 4 వరుస ఓటములు ఎదుర్కొన్నారు నవీన్ యాదవ్. అయినా.. రాజకీయాలను విడిచిపెట్టలేదు. ఓటములనే ఒక్కొక్క మెట్టుగా చేసుకొని చివరికి అనుకున్నది సాధించారు. తెలంగాణ అసెంబ్లీలో గర్వంగా అడుగుపెట్టనున్నారు. వల్లాల నవీన్ యాదవ్ 1983 నవంబర్ 17న చిన్న శ్రీశైలం యాదవ్, భారతి దంపతులకు జన్మించారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో పెరిగారు. ఆర్కిటెక్చర్ విభాగంలో బీ.ఆర్క్. పూర్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ



జీవితంలో పైకెదిగారు. నవీన్ యాదవ్‌కు భార్య వర్ష, కుమారుడు అన్ష్ యాదవ్ ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఎదుగుతూనే.. రాజకీయాల్లో ప్రవేశించారు నవీన్ యాదవ్. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇదే సమయంలో 'నవ యువ' ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ప్రజా సేవ చేస్తూ.. గుర్తింపు పొందారు. తనకు అండగా నిలిచిన వారి కోసం ఎంత దూరమైనా వెళ్తారనే పేరు సంపాదించారు. అదే ఈరోజు ఆయన గెలుపుకు కారణమైంది. దీనికి తోడు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు.. భారీ మెజార్టీ సాధించేందుకు దోహదపడ్డాయి. నవీన్ యాదవ్.. రాజకీయ అరంగేట్రమే ఓ సంచలనం. ఆయన తొలిసారిగా 2009లో ఎంఐఎం పార్టీ నుంచి యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేశారు. ముస్లింల పార్టీగా పేరున్న మజ్లిస్ పార్టీ నుంచి ఒక హిందూ అభ్యర్థిగా బరిలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, టీడీపీ అభ్యర్థి మురళీ గౌడ్ చేతిలో ఆ ఎన్నికలో ఓటమి పాలయ్యారు. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు నవీన్ యాదవ్. ఈసారి కూడా ఎంఐఎం పార్టీ నుంచే. ఈ ఎన్నికల్లో గెలవకపోయినా.. 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి రాజకీయ వర్గాలను షాక్‌కు గురిచేశారు. నాటి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాగంటి గోపీనాథ్.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక 2015లో మరోసారి ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేశారు నవీన్ యాదవ్. ఆ ఎన్నికల్లోనూ ఓటమిని చవిచూశారు. ఇలాంటి ఎదురుదెబ్బలతో ఎవరైనా వెనకడుగు వేస్తారు. 'కానీ, భయపడే కులంలో పుట్టలేదు.. భయపడే తండ్రికి పుట్టలేదు' అని చెప్పే నవీన్ యాదవ్.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నుంచి మళ్లీ బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో 18,817 ఓట్లు సాధించారు. ఆ తర్వాత 2023లో నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాడు ఆయన తీసుకున్న నిర్ణయం ఆయన రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పింది. ఈ ఏడాది జూన్‌లో మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో.. జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం మాజీ మంత్రులు సహా.. మహామహులు పోటీ పడ్డారు. అన్ని అడ్డంకులను తట్టుకొని, జూబ్లీహిల్స్ టికెట్ సాధించడమే నవీన్ యాదవ్ తొలి విజయం. ఇక ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బీఆర్ఎస్ పార్టీ.. రౌడీయిజం అని విమర్శించినా, హైడ్రా బుల్డోజర్లు వస్తాయని భయపెట్టినా, రేవంత్ రెడ్డి పాలనకు రెఫరెండం అని ప్రచారం చేసినా.. నవీన్ యాదవ్ గెలుపును అవేవీ అడ్డుకోలేకపోయాయి. పదేళ్లుగా తను పడ్డ కష్టం ఫలించింది. నియోజకవర్గంపై సాధించిన పట్టు ఉపయోగపడింది. నాలుగు ఓటములు నేర్పిన పాఠాలు నవీన్ యాదవ్‌ను చివరికి విజయ తీరాలకు చేర్చాయి. ఇక సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ చాతుర్యం నవీన్ యాదవ్‌కు బాగా కలిసొచ్చింది. జూబ్లీహిల్స్‌లో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లిం ఓటర్లను ఆకట్టుకునేందుకు అజారుద్దీన్‌కు ఎన్నికలకు కాస్త ముందే మంత్రి పదవి కేటాయించారు. ఎంఐఎంతో సఖ్యత పెంచుకొని.. ఆ పార్టీ నుంచి అభ్యర్థిని నిలబెట్టకుండా చూడటమే కాకుండా.. ఎంఐఎం ఓటు బ్యాంకును కాంగ్రెస్‌కు మళ్లించడంలో సఫలమయ్యారు రేవంత్ రెడ్డి. కృష్ణా నగర్, యూసుఫ్‌గూడ ప్రాంతంలో ఎక్కువగా ఉండే.. సినీ కార్మికులతో మీటింగ్ పెట్టి, వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి.. ఆ ఓట్లను తిప్పుకున్నారు. మైత్రివనం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి ఓ వర్గం ఓట్లను ఆకర్షించారు. కమ్మ, కాపు వర్గాలతో మీటింగ్‌లు పెట్టించి వారి ఓట్లను తమవైపు తిప్పుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. సానుభూతిని ప్రధాన అస్త్రంగా ఎంచుకోగా.. పీజేఆర్ మృతి సమయంలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరును గుర్తుచేసి.. వారి ప్రచారాన్ని తిప్పికొట్టారు రేవంత్ రెడ్డి.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ దెబ్బ

- మొదటి పేజీ తరువాయి

కూడా ఉన్నారని డీజీపీ బి. శివధర్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు జిల్లా మొద్దుల గూడెం గ్రామానికి చెందిన వారు. 1995 నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు (బీకేజీ-ఏఎస్ఆర్) డివిజన్ కమిటీ మాజీ కార్యదర్శి. రాష్ట్ర కమిటీ సెక్రటరీ హరిభుషణ్ మరణం తర్వాత లీడర్‌షిప్ పోటీలోఉన్నారు. కానీ బాదే చొక్క రావు అలియాస్ దామోదర్ సెక్రటరీగా ఎదిగారు. అతని తలపై రూ. 20 లక్షల రివార్డు ఉంది. అప్పాసి నారాయణ అలియాస్ రమేష్ పెద్దపల్లి జిల్లా రామగుండం ఎఫ్‌సిఐ ప్రాంతం స్వస్థలం. 1999 నుంచి అజ్ఞాతతంలోఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ టెక్నికల్ టీమ్ హెడ్, జమ్మూ కాశ్మీర్-వెస్ట్ పాకిస్తాన్ (జెఎన్‌డబ్ల్యూపీ) రీస్ట్రక్చరింగ్ బ్లాక్ మాజీ డివిజన్ కమిటీ సభ్యుడు. కరీంనగర్ కమిటీ



మెంబర్‌గా ప్రారంభించి, డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎదిగాడు.ఇతనిపై ఐదు లక్షల రివార్డు ఉంది. ఈ ఇద్దరూ మధ్యవర్తుల ద్వారా తెలంగాణ పోలీసులతో సంప్రదింపులు ప్రారంభించారు. వారితో పాటు డివిజన్, ఏరియా కమిటీల సభ్యులు 20 మంది సరెండర్ అవుతారని అంటున్నారు. మరో సీనియర్ రాష్ట్ర కమిటీ నేత కూడా లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. పార్టీలో మిగిలిన 64 మంది మావోయిస్టులు కూడా మెయిన్‌స్ట్రీమ్‌లో చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ పెద్దపల్లి ప్రాంతానికి చెందిన మావోయిస్టు కీలక నేత కంకణాల రాజిరెడ్డి సైతం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కొద్ది నెలలుగా పెద్దపల్లి పోలీసులు ఆయన కుటుంబ సభ్యులతో సంప్రదించి, సరెండర్‌కు ప్రోత్సహిస్తున్నారు. రాజిరెడ్డి పార్టీలో కేంద్ర కమిటీ మెంబర్‌గా గుర్తింపు పొందాడు, రూ. 1 కోటి ఆయన తలకు వెల కట్టారు. సరెండ్ అయితే ప్రజాజీవితంలోకి వస్తానని తనకు పదవి ఇవ్వాలని ఆయన అడుగుతున్నట్లుగా చెబుతున్నారు. తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం బలహీనపడుతోంది. 2025లో ఇప్పటికే 427 మంది లొంగిపోయారు, వీరిలో సీనియర్ నేతలు ఉన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజా జీవితంలోకి రావాలని పిలుపు ఇచ్చారు. పోలీసులు ఈ సరెండర్‌లకు సంబంధించి రిహాబిలిటేషన్ ప్యాకేజీలు అందించనున్నారు.

# తొలుత పంచాయతీలకు ఎన్నికలు..

- మొదటి పేజీ తరువాయి

నిర్ణయించింది. ఈ దృష్ట్యా పంచాయతీ ఎన్నికలను డిసెంబరు లోపే నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సమావేశం 5 గంటలకు పైగా సుదీర్ఘంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అంతకుముందు మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలు, రిజర్వేషన్లపై హైకోర్టు నుంచి వచ్చిన ప్రభుత్వ వ్యతిరేక తీర్పు నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతున్న నేపథ్యంలో వీలైనంత తొందరగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుందన్నారు 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి 2026 మార్చి 31తో ముగియనుందని, ఆలోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామాలకు రావాల్సిన నిధులు దాదాపు రూ.3 వేల కోట్లు రాకుండా పోతాయని అన్నారు. అందుకే ఈ డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం అధికారులను ఆదేశించిందన్నారు. ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పు, అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎన్నికలకు వెళ్లాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చంటూ సిఫారసు చేసిందని, దాని ఆధారంగానే ఎన్నికల ప్రక్రియ కూడా మొదలైందని తెలిపారు. అయితే కోర్టు కేసులతో ఈ ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోయిందన్నారు. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లాలంటే 50 శాతం మించకుండా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంటుందని, అందుకే మరోసారి డెడికేటెడ్ కమిషన్ నుంచి వివరాలు తెప్పించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామ పంచాయతీ సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నుంచి నివేదిక కోరాలని క్యాబినెట్ తీర్మానం చేసిందన్నారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి, క్యాబినెట్ ఆమోదం పొందాలని సూచించిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు తీర్పులు కొలిక్కి వచ్చాకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై తదుపరి నిర్ణయం తీసుకోవాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు.

**గిగ్ వర్కర్ల బిల్లుకు ఆమోదం..**

రాష్ట్రంలోని గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమం, భద్రత కోసం తెలంగాణ ప్లాట్‌ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్) యాక్ట్-2025 బిల్లును మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫామ్ బేస్డ్ వర్కర్లు ఉన్నారు. మొబిలిటీ, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఈ-కామర్స్, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో గిగ్ వర్కర్లు, ఇళ్లలో పనివాళ్లు కలిపి తెలంగాణలో సుమారు 4 లక్షల మంది పని చేస్తున్నారు. వీరికి ఎలాంటి సెలవులు లేకపోగా రోజుకు 10 నుంచి 12 గంటలు పని చేయాల్సి వస్తోంది. ఈ గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం, వేతనాల చెల్లింపుల విషయంలో స్పష్టమైన విధానాలు లేవు. గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ఎన్నికల మేనిఫెస్టోలోనే కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. వారితో పలుమార్లు సంప్రదింపులు జరిపి గిగ్ వర్కర్ల సంక్షేమానికి ఈ బిల్లును తీసుకొచ్చింది. త్వరలోనే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, చట్టం రూపంలో తెస్తామని కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు, సామాజిక భద్రత లభిస్తాయి. వీరందరి సంక్షేమానికి ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేసి హక్కులకు రక్షణ కల్పిస్తుంది. గిగ్ వర్కర్లు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. వారికి చట్టబద్ధంగా లభించాల్సిన అన్ని అంశాలకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది.క్యాబినెట్ భేటీ ఇతర నిర్ణయాలుఎస్సారెస్పీ ఫేజ్-2 మెయిన్ కెనాల్‌కు మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు పెట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల ఉన్న ఇండస్ట్రియల్ ల్యాండ్‌ను మల్టీ యూజ్ జోన్స్‌గా మార్చేందుకు రూపొందించిన 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ(హెచ్ఐఎల్‌టీపీ)'ని క్యాబినెట్ ఆమోదించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబరు 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను నిర్వహించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను గ్లోబల్ సమ్మిట్ వేదికగా 8న ప్రజలకు వివరించే కార్యక్రమాలు ఉంటాయి. 9న 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని క్యాబినెట్ నిర్ణయించింది.

**ప్రతి పాఠ్యపుస్తకంలో 'జయజయహే తెలంగాణ' గీతం**

అందెశ్రీ రచించిన రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను ప్రతి పాఠ్యపుస్తకంలో మొదటి పేజీలో ప్రచురించాలని క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. అందెశ్రీ ఇటీవలే కానరాని లోకాలకు వెళ్లారని, ఆ కుటుంబానికి ఈ రాష్ట్రం, ప్రభుత్వం, ప్రజలు రుణపడి ఉన్నారని చెప్పారు. అందుకే అందెశ్రీ కుమారుడు దత్తసాయికి డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా.. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాత్రను భావి తరాలకు తెలియజేసేలా రాష్ట్రంలో అందెశ్రీ స్మృతివనం ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.

**ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్నా.. పోటీ చేయొచ్చు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారు కూడా పోటీ చేయవచ్చు. ఇందుకు అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ ఉమ్మడి రాష్ట్రంలో చేసిన చట్టం 1995 మే 31 నుంచి అమల్లో ఉంది. అయితే ఈ నిబంధనను ఎత్తేయాలని అక్టోబరులో జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు.

# నెలాఖరులోగా... స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్

- మొదటి పేజీ తరువాయి




సమర్పించారు.బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయించడం వల్ల, కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ముఖ్యమంత్రి మంత్రులకు కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బీసీల నాయకులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి.. న్యాయపరమైన చిక్కుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఇది కేవలం తాత్కాలికమేనని వివరించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. బీసీ సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, భవిష్యత్తులో వారికి మరింత న్యాయం చేసే ప్రణాళికలను వివరించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది.ప్రస్తుత పరిణామాలు గమనిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే.. ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లపై కాంగ్రెస్ పట్టును స్పష్టంగా తెలియజేస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్ కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది.. ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది.

# మళ్లీ హరీష్ ను టార్గెట్ చేసిన కవిత

- మొదటి పేజీ తరువాయి



అవగాహన ఉంది. అందువల్లే ఆమె పాఠం చెప్పినట్టుగా విమర్శలు చేస్తున్నారు. హరీష్ రావుకు 450 ఎకరాల్లో ఫామ్ హౌస్ ఉందని.. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఆయన కోసమే మార్చారని.. ఇలా రకరకాలుగా ఆరోపణలు చేశారు కల్వకుంట్ల కవిత. ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెడ్డిపల్లి, చిప్పలదుర్తి, తుంకి గ్రామాలలో దాదాపు 450 ఎకరాలను హరీష్ రావు కొనుగోలు చేశారని.. వాటిని తన వ్యవసాయ క్షేత్రంగా మార్చారని కవిత ఆరోపించారు. ఆ వ్యవసాయ క్షేత్రంలో ఒక రిసార్ట్ కూడా ఉందని కవిత ఆరోపించారు. అందులోకి ఎవరినీ అనుమతించరని కవిత ఆరోపించారు."ఇటీవల హరీష్ రావు తండ్రి చనిపోయారు. అప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వచ్చింది. బీఆర్ఎస్ ప్రచారం మొదలుపెట్టింది. తండ్రి చనిపోయాడు కాబట్టి హరీష్ రావు ప్రచారానికి దూరంగా ఉన్నారు. అయినప్పటికీ ఆయన జూబ్లీహిల్స్ ప్రచారాన్ని చేస్తున్నట్టు అనుచరులు సోషల్ మీడియాలో డబ్బా కొట్టారు. చివరికి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత హరీష్ రావు ఉండి ఉంటే బాగుండేదని వ్యాఖ్యలు చేస్తున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాని వదిలిపెట్టి బయటికి రావాలి. ట్విట్టర్ కు దూరంగా ఉండాలి.. కేటీఆర్, హరీష్ రావు కృష్ణార్జునులు ఉంటారు.. ఒకళ్ళ మీద ఒకరు బాణాలు వేసుకుంటే కార్యకర్తలు ఆగమవుతారు కదా" అని కవిత ఆరోపించారు..మెదక్ జిల్లాలో విద్య వ్యవస్థ దయనీయ పరిస్థితుల్లో ఉంది. మహా నాయకులు ఉన్న ప్రాంతంలో ఇలాంటి పరిస్థితి ఉంటది అని ఎవరు ఊహించరు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

# గచ్చిబౌలి లో హైడ్రా కూల్చివేతలు

- మొదటి పేజీ తరువాయి


కూడా వారి గోడును హైకోర్టుకు విన్నవించుకున్నారు. లే ఔట్‌లో సరిహద్దులన్నీ చెరిపేసి ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారని సంధ్యా శ్రీధర్‌రావుపై ఫిర్యాదు చేశారు. ఎక్కువ ప్లాట్లు కొని.. తమను భయపెట్టి మిగతావి కూడా సొంతం చేసుకోవాలని సంధ్యా శ్రీధరరావు ప్రయత్నించారని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఎక్కువ ప్లాట్లు తనవే ఉన్నాయని.. లే ఔట్‌లోని రహదారులు, ఆ పక్కనే ఉన్న తమ ప్లాట్లు, పార్కులు సరిహద్దులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదేమని అడిగితే తమపై దాడి చేసేవారని బాధితులు తెలిపారు. ఓ ప్లాట్ యజమానురాలిపై దాడి చేయడమే కాకుండా తప్పుడు కేసులు కూడా పెట్టారని సంధ్యా శ్రీధర్ రావుపై బాధితులు ఫిర్యాదు చేశారు. ఇందుకు గాను సంధ్య శ్రీధర్‌రావుకు రూ. 10 లక్షలు సుప్రింకోర్టు ఫైను విధించిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తమ ప్లాట్లు చూడడానికి కూడా వీలు లేకుండా చేశారని వాపోయారు. నేరుగా దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసిన సమయంలో తాము హైడ్రాను ఆశ్రయించామని బాధితులు తెలిపారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రహదారుల ఆక్రమణలను నిర్ధారించాక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మాకు పెట్టిన ఇబ్బందులను కోర్టుకు విన్నవించుకోవడానికే తాము ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యామని చెప్పారు. బాధితుల ఫిర్యాదులన్నీ విన్నాక జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ఇప్పటికే రహదారుల పునరుద్ధరణకు తాము హైడ్రాకు సూచించామని బాధితులకు తెలిపారు. అందులోని ప్లాట్ల యజమానులకు అండగా హైకోర్టు ఉంటుందని ధైర్యం చెప్పారు. లే ఔట్‌లోని రహదారులను, పార్కులను పునరుద్ధరించాలని హైడ్రాకు హైకోర్టు మరోసారి సూచించింది. ఫైనల్ హియరింగ్ కోసం ఈనెల 18వ తేదీకి కేసును వాయిదా వేసింది. ఈ నేపథ్యంలోనే హైడ్రా సోమవారం ఉదయమే కూల్చివేతలు చేపట్టింది. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది. అనుమతులు లేని షెడ్స్ కట్టడాలను తొలగించారు హైడ్రా సిబ్బంది.

# ఖైరతాబాద్ పోలింగ్ కు రెడీ

- మొదటి పేజీ తరువాయి

నాగేందర్ ది మాత్రం ప్రత్యేక కేసుగా చూడాలి. ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. అందుకే ఆయనపై అనర్హత వేటు పడటం ఖాయమని దాదాపు తేలిపోయింది. దీంతో దానం నాగేందర్ కూడా ముందుగానే రాజీనామా చేసి తిరిగి ఉప ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. ఖైరతాబాద్ నుంచి... అనుకోకుండా వచ్చిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజయం సాధించడంతో ఇక దానం నాగేందర్ కూడా త్వరలోనే రాజీనామా చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. స్పీకర్ అనర్హత వేటు వేయకముందే ముందుగా తన పదవికి రాజీనామా చేయాలని, స్పీకర్ వెంటనే ఆమోదిస్తే మరో ఆరు నెలల్లో ఉప ఎన్నిక జరుగుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. అందుకే పార్టీ ఢిల్లీ నాయకత్వం సూచనలను కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత దీనిపై క్లారిటీ వచ్చే అవకాశముంది. ఈ ఊపులోనే ఉప ఎన్నికలకు వెళ్లి ఖైరతాబాద్ ను కూడా ఉప ఎన్నికల్లో గెలుచుకుని తమకు తిరుగులేదని నిరూపించుకోవాలన్న భావనలో రేవంత్ రెడ్డి ఉన్నారు. దీంతో తెలంగాణలో మరో ఉప ఎన్నిక ఖాయమనిపిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం మరో రెండు మూడు రోజుల్లోనే తెలియనుందని సమాచారం.

# బీపీ ఉన్న వారు అల్లం టీ తాగవచ్చా?




టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. ఇక శీతాకాలం వస్తే చాలు , ఎక్కువ మంది అల్లం టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అయితే అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది చలికాలంలో వచ్చే దగ్గు, జులుబు, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. ఇక శీతాకాలం వస్తే చాలు , ఎక్కువ మంది అల్లం టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అయితే అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది చలికాలంలో వచ్చే దగ్గు, జులుబు, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. అందుకే చాలా మంది దీనిని ఎక్కువ తాగుతారు. అయితే కొందరిలో ఒక పెద్ద డౌట్ ఉంటుంది. అది ఏమిటంటే? బీపీ ఉన్న వారు అల్లం టీ తాగవచ్చునా? లేదా ఇది తాగడం వలన ఏవైనా సమస్యలు తలెత్తుతాయా? ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక రక్తపోటు సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో వీరు అల్లం టీ తాగే విషయంలో కాస్త గందరగోళానికి గురి అవుతుంటారు. కొందరేమో అల్లం టీ తాగడానికి ఇంట్రెస్ట్ చూపితే, మరికొంత మంది మాత్రం అల్లం టీకి చాలా దూరం ఉంటారు. మరి అసలు అధిక రక్తపోటుతో బాధపడే వారు అల్లం టీ తాగవచ్చా? దీని గురించి ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారంటే? నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ఓ అధ్యయనం చేసింది. దానిలో అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిదని వెల్లడైనట్లు సమాచారం. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ 18 సంవత్సరాలు పైబడిన5వేల మందిని తీసుకొని అందులో అల్లం, టీ తాగని వారిని, అల్లం టీ తాగావారిపై కొన్ని రోజుల పాటు పరీక్షలు చేయగా అందులో అల్లం టీ తాగేవారికే మంచి ఫలితం లభించిందంట. అల్లం టీ తాగని వారితో పోలీస్తే , అల్లం టీ తాగేవారిలో అధిక రక్తపోటు దాదాపు 8.4% తగ్గినట్లు వారు తెలిపారు. అందువలన అధిక రక్తపోటు సమస్యతో బాధపడే వారు అల్లం టీ తాగడం ఆరోగ్యానికి మంచిదంట. కానీ దీనిని అతిగా తీసుకోకూడదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే అల్లం టీ ప్రత్యేకంగా తాగాల్సిన పని లేదు, అల్లాన్ని కొద్ది మొత్తంలో ఏ రూపంలో తీసుకున్నా అది శరీరానికి మేలు చేస్తుందంట. అల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వ్యాధి నిరోధక సమ్మేళనాలు ఇందులో ఎక్కువగా ఉంటాయి. అంతే కాకుండా అల్లం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అలాగే ఒత్తిడి హార్మోన్లను తగ్గించి, రక్తాన్ని పలచబరుస్తుంది. అందువలన అల్లం తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందంట. కానీ దీనిని ఎక్కువ మొత్తంలో కాకుండా, తక్కువ మోతాదులో తీసుకోవాలంట.

# 60 ఏళ్లలోనూ యవ్వనంగా కనిపించాలా?



దానిమ్మ తినడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. చాలా మంది దానిమ్మ జ్యూస్ కూడా తాగడానికి ఇష్టపడతారు. అంతేకాకుండా ఇది మన చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులోని పోషకాలు వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయపడతాయి. కాబట్టి చక్కని చర్మ కాంతి కోసం దానిమ్మ తప్పనిసరిగా తీసుకోవాలి. దానిమ్మ తినడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. చాలా మంది దానిమ్మ జ్యూస్ కూడా తాగడానికి ఇష్టపడతారు. అంతేకాకుండా ఇది మన చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులోని పోషకాలు వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయపడతాయి. కాబట్టి చక్కని చర్మ కాంతి కోసం దానిమ్మ తప్పనిసరిగా తీసుకోవాలి. దానిమ్మలో పాలీఫెనాల్స్, ప్యూనికాలాజిన్లు ఉంటాయి. ఈ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కాలుష్యం, సూర్యకాంతి వల్ల కలిగే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. రాడికల్స్ కణాలను దెబ్బతీయడం ద్వారా అకాల వృద్ధాప్యానికి కారణమవుతాయి. దానిమ్మపండు ముడతలు, ఫైన్ లైన్లను నియంత్రించడంలో సహాయపడుతుంది. నష్టాన్ని నివారిస్తుంది. దానిమ్మపండులో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి అవసరమైన కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. దానిమ్మలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్, ఫోలేట్, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. దానిమ్మలో అధిక ఐరన్ శాతం ఉండటం వల్ల, రక్తహీనతతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దానిమ్మ చర్మానికి మాత్రమే కాకుండా గుండె, మెదడు, జీర్ణవ్యవస్థకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. దానిమ్మ చర్మ కణాలను లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. సహజ తేమను నిర్వహిస్తుంది. చర్మం పొడిబారకుండా నిరోధిస్తుంది. ఇది శరీరం నుంచి విషాన్ని తొలగించడం ద్వారా మొటిమలు, నీరసాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

# చలికాలంలో జామ తినొచ్చా!



పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిందే. ప్రతి పండు మన ఆరోగ్యానికి ఎంతో కొంత ఖచ్చితంగా మేలు చేస్తుంది. అందుకే చాలామంది తమ రోజును పండ్లతో ప్రారంభిస్తారు. దాదాపు అన్ని పండ్లు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనాలను అందిస్తాయి. ఇందులో ముఖ్యమైన పండ్లలో జామ ఒకటి.. పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిందే. ప్రతి పండు మన ఆరోగ్యానికి ఎంతో కొంత ఖచ్చితంగా మేలు చేస్తుంది. అందుకే చాలామంది తమ రోజును పండ్లతో ప్రారంభిస్తారు. దాదాపు అన్ని పండ్లు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనాలను అందిస్తాయి. ఇందులో ముఖ్యమైన పండ్లలో జామ ఒకటి. జామ రుచికి భలేగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి, ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, బి6, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. జామలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శీతాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు వంటి ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి కూడా మిమ్మల్ని రక్షిస్తుంది. జామలో ఉండే పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఎంపిక. జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం కలిగించి ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.

# ఈ గింజలు నానబెట్టి నీళ్లు తాగుతున్నారా?



మెంతి గింజలను సుగంధ ద్రవ్యాల మాదిరి వంటల్లోనూ ఉపయోగిస్తారు. అందుకే ఇవి ప్రతి ఇంటి వంగ గదిలో ఉంటాయి. మెంతులు ఆహార రుచిని పెంచడమే కాకుండా, మహిళల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా మెంతి గింజలు నానబెట్టిన నీళ్లు పలు ఆరోగ్య సమస్యల నివారణకు భలేగా ఉపయోగపడతాయి. మెంతుల్లోని ఫైటోఈస్ట్రోజెన్ భాగాలు మహిళల హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మెంతి గింజలు క్రమరహిత పీరియడ్స్, మూడ్ స్వింగ్స్, ౹ాజుూా కి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మెంతులు రుతుక్రమంలో వచ్చే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తాయి. మెంతులు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి తలనొప్పి, కడుపునొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి. మెంతులు పాలిచ్చే మహిళలు తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మెంతులు కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో సహాయపడతాయి. జీవక్రియను పెంచుతాయి. తద్వారా బరువు నియంత్రణలో సహాయపడతాయి. మెంతుల్లోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కాంతిని పెంచుతాయి. మొటిమలను తగ్గిస్తాయి. జుట్టు రాలడం, చుండ్రును తగ్గిస్తాయి. మెంతి గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో చక్కెరను సమతుల్యం చేయడానికి సహాయపడతాయి. ఇది పిసిఎస్ఒ లో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మెంతుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఆమ్లత్వం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.

# ఈ మ్యాజిక్ డ్రింక్ తాగితే ఆస్పత్రి అవసరమే ఉండదు




మనం తీసుకునే ఆహారం, డ్రింక్స్ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా రోజును ప్రారంభించేటప్పుడు తీసుకునే డ్రింక్ మన జీవక్రియ, రోజంతా ఉండే శక్తిని నిర్ణయిస్తుంది. పసుపు, నల్ల మిరియాల నీరు కలిపి తాగడం ఒక వరం లాంటిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఈ ప్రత్యేక డ్రింక్ తాగడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది మిమ్మల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యల నుండి రక్షణ కల్పిస్తుంది. కణాల నష్టం నుండి రక్షణ: ఈ నీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తాయి. ఈ సమ్మేళనాలు కణాలకు హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి. తద్వారా వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో, అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. వాపు నుండి ఉపశమనం: కర్కుమిన్, పైపెరిన్ రెండూ శక్తివంతమైన సహజ యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ రెండూ కలిసి శరీరంలో దీర్ఘకాలిక వాపుకు కారణమయ్యే కారకాలను నిరోధించగలవు. ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల శరీరంలో వాపు, నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మెరుగైన జీర్ణక్రియ: పసుపు, నల్ల మిరియాల కలయిక జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పసుపు పిత్త ఉత్పత్తిని కూడా పెంచుతుంది. ఇది మనం తిన్న కొవ్వులను సమర్థవంతంగా జీర్ణం చేయడానికి చాలా అవసరం. క్రమం తప్పకుండా ఈ పానీయం తాగడం వల్ల మెరుగైన జీర్ణ వ్యవస్థకు పునాది పడుతుంది. మెదడు పనితీరు పెంపు: పసుపులో ఉండే కర్కుమిన్ ఒక అద్భుతమైన సమ్మేళనం. ఇది మెదడు నుండి ఉత్పన్నమైన న్యూరోట్రోఫిన్ స్థాయిలను పెంచుతుంది. ఈ ప్రోటీన్ మెదడు కొత్త నాడీ కణాలు, కనెక్షన్లను ఏర్పరచడంలో సహాయపడుతుంది. ఈ కలయిక జ్ఞాపకశక్తిని, మానసిక స్థితిని మెరుగుపరచడానికి, వయస్సు సంబంధిత అభిజ్ఞా నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. మంచి రోజును ప్రారంభించడానికి, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి పసుపు – నల్ల మిరియాల నీరు ఒక సరైన డ్రింక్. అయితే ఏదైనా కొత్త ఆహారపు అలవాటును ప్రారంభించే ముందు ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రెగ్యులర్‌గా కాఫీ తాగొచ్చా?




కాఫీని ఇష్టపడని వారు ఎవరుంటారు. చాలా మందికి కాఫీ అంటే చాలా ఇష్టం.. ప్రతి రోజూ ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుంటారు. మరీ ముఖ్యంగా కొంత మందికి ఉదయం లేచిన వెంటనే కప్పు కాఫీ తాగనిదే అసలు ఆ రోజే గడవనట్లు ఉంటుంది అంటుంటారు.ఇంకొంత మంది మధ్యాహ్నం తాగుతుంటారు. అయితే అసలు కాఫీ ఏ టైమ్ లో తాగాలి. కాఫీ అంటే చాలా మందికి ఇష్టం. కొందరు రోజులో ఒకసారి కాఫీ తాగితే, మరికొందరు కనీసం రోజులో రెండు లేదా మూడు సార్లు ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుంటారు. అయితే తాజాగా కాఫీ గురించి వైద్యులు షాకింగ్ విషయాలు వెల్లడించారు. కాఫీ లో కెఫిన్ ఎక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే ఇది మన శరీరంలోకి వెళ్లడానికి దాదాపు 20 నిమిషాలు పడుతుందంట. అలాగే కాఫీ తాగడం వలన చురుకుదనం పెరగడమే కాకుండా అనేక ప్రయోజనాలు ఉన్నయాంట. అయితే కొంత మంది చాలా ఇష్టంగా మధ్యాహ్నం కాఫీ తాగుతుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిదే అంటున్నారు వైద్యులు. ఎందుకంటే. చాలా మందికి తిన్న తర్వాత ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కాఫీతో ద్రాక్షపండు, నారింజ వంటి సిట్రస్ పండ్లను కలపవద్దు. అలా చేయడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. అలాగే మీరు ఎప్పుడైనా ఎర్ర మాంసం తింటే, పొరపాటున కాఫీ తాగకూడదు. దీనివల్ల మాంసం జీర్ణం కావడం ఆలస్యం అవుతుంది. ఎర్ర మాంసం ఐరన్ శోషణలో కూడా సమస్యలు వస్తాయి. కాఫీ తాగడం వల్ల మైండ్ ఫ్రెష్‌గా ఉంటుంది. అంతే కాకుండా దాని వలన మూడ్ సెట్ అవుతుంది. మూడ్ ఆఫ్‌కు కాఫీ మంచి ఔషధంగా పని చేస్తుంది. చాలా మంది డల్‌గా ఉంటూ ఉంటారు. ఆ సమయంలో చిన్న కప్పు కాఫీ తాగినా కూడా మూడ్ సెట్ అవుతుంది. అంతే కాకుండా అది చాలా ఉత్సాహంగా ఉంటుందంట. కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాదాపు ప్రతి ఇంట్లో కాఫీ లేకుండా ఒక్క రోజు కూడా గడవదు. చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.




# అనుకున్నట్లే 'వారణాసి' టైటిల్ ఫిక్స్


ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్–రాజమౌళి 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ హడావుడి గురించే డిస్కషన్. హైదరాబాద్ శివారులో ఈ కార్యక్రమం భారీగానే ప్లాన్ చేశారు. అభిమానులతో పాటు వేలాదిమంది దీన్ని వీక్షిస్తున్నారు. అయితే ఈవెంట్ ప్రారంభంలోనే మూవీ టైటిల్ ఏంటనేది ప్రకటించేశారు. గత కొన్నిరోజుల నుంచి అనుకుంటున్నట్లే 'వారణాసి' అని ఫిక్స్ చేశారు. టైటిల్ గ్లింప్స్ వీడియోని ఈవెంట్ స్క్రీన్ పై ప్రసారం చేశారు. టైటిల్ గ్లింప్స్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిపోతోంది. గత కొన్నిరోజుల నుంచి రుద్ర, వారణాసి.. ఇలా పలు టైటిల్స్ వినిపించాయి. వీటిలో ఏది పెడతారా అనే డిస్కషన్ అయితే నడిచింది. ఫైనల్‌గా రాజమౌళి 'వారణాసి' అనే పేరుకే కట్టుబడి ఉన్నట్లు ఇప్పుడీ వీడియోతో క్లారిటీ వచ్చేసింది. ఇందులో మహేశ్ బాబు రుద్ర అనే పాత్రలో కనిపించబోతున్నాడు. ప్రియాంక చోప్రా, మందాకిని పాత్రలో.. పృథ్వీరాజ్ సుకుమారన్, కుంభ అనే విలన్‌గా కనిపిస్తాడు. వీళ్లు ముగ్గురు కాకుండా ఇంకెవరెవరు ఉన్నారనేది వీడియోలో రివీల్ చేస్తారేమో చూడాలి?

# దర్శకత్వంపై దృష్టి సారించిన రానా..



రామానాయుడు పెద్ద మనవడు రానా మొత్తానికీ తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. రామానాయుడు తన పెద్ద కొడుకు సురేశ్ బాబు ఇద్దరు పిల్లల్లో పెద్దవాడైన రానా ను దర్శకుడిని, చిన్న వాడైన అభిరామ్ ను హీరోను చేయాలని అనుకున్నారు. ఎందుకంటే తన కొడుకులిద్దరిలో సురేశ్ నిర్మాత కాగా వెంకటేశ్ హీరో. ఇద్దరూ ఎప్పుడూ మెగా ఫోన్ పట్టాలని అనుకోలేదు. అయితే రామానాయుడుకు మాత్రం చివరి వరకూ ఒక్క సినిమా అయినా డైరెక్ట్ చేయాలనే కోరిక ఉండేది. కానీ దానిని తీర్చుకోకుండానే ఆయన కన్నుమూశారు. రానా ను డైరెక్టర్ గా చూడాలని రామానాయుడు అనుకోవడానికి కారణం లేకపోలేదు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు.తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి మాట్లాడుతూ..... వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు.


# వంద కోట్ల డెబ్యూ.. ఎక్కడికి వెళ్లిపోయాడు?



తొలి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు రాబట్టడం అన్నది ఎంత పెద్ద బ్యాగ్రౌండ్ ఉన్న హీరోకైనా చాలా పెద్ద టార్గెట్టే. 'ఉప్పెన' సినిమాతో ఈ సెన్సేషనల్ ఫీట్ సాధించాడు వైష్ణవ్ తేజ్. ఆ సినిమా సక్సెస్ క్రెడిట్లో హీరోకు మేజర్ షేర్ ఇవ్వలేం కానీ.. డెబ్యూలోనే తన పేరు మీద వంద కోట్ల సినిమా ఉండడం మాత్రం తనకు పెద్ద ప్లస్ అనడంలో సందేహం లేదు. కానీ 'ఉప్పెన'తో వచ్చిన హైప్‌ను అతను సరిగా ఉపయోగించుకోలేకపోయాడు. వైష్ణవ్ రెండో చిత్రం 'కొండపొలం' దారుణమైన ఫలితాన్నందుకుంది. మూడో చిత్రం 'రంగ రంగ వైభవంగా', నాలుగో మూవీ 'ఆదికేశవ' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. తొలి సినిమాతో వచ్చిన పేరు, మార్కెట్ మొత్తాన్ని తర్వాతి మూడు సినిమాలు తుడిచిపెట్టేసి వైష్ణవ్‌ను నేల మీదికి తెచ్చేశాయి. దీంతో తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే విషయంలో అయోమయంలో పడిపోయాడీ మెగా కుర్రాడు. 'ఆది కేశవ' రిలీజై రెండేళ్లు కావస్తోంది. ఇప్పటిదాకా తన తర్వాతి సినిమాను వైష్ణవ్ ప్రకటించలేదు. అసలు ఈ రెండేళ్లలో తన కొత్త సినిమా గురించి ఏ కబురూ వినిపించకపోవడం ఆశ్చర్యకరం. మరీ ఇంత గ్యాప్ తీసుకుంటే ప్రేక్షకులు హీరోను మరిచిపోయే అవకాశముంది. కొత్త సినిమాకు బజ్ క్రియేట్ చేయడం కూడా కష్టమే. ఈ రెండేళ్లలో ఒక్క కథను కూడా ఓకే చేసి ముందుకు తీసుకెళ్లకపోయాడంటే వైష్ణవ్ అంత జాగ్రత్త పడుతున్నాడా.. లేక తన దగ్గరికి కథలు రావడం లేదా అన్నది ప్రశ్నార్థకం. ఐతే లేటెస్ట్‌గా వినిపిస్తున్న కబురేంటంటే.. అతను విక్రమ్ కుమార్ నుంచి నరేషన్ విన్నాడట. ఈ ప్రాజెక్టును సీరియస్‌గా పరిగణిస్తున్నాడట. విక్రమ్‌కు కూడా కెరీర్లో బాగా గ్యాప్ వచ్చింది. హలో, గ్యాంగ్ లీడర్, థాంక్యూ ఫ్లాపులతో అతను వెనుకబడిపోయాడు.

# 36 ఏళ్ల తర్వాత రిలీజ్ చేస్తే.. ఇప్పుడూ అదే హంగామా

నాగార్జున కెరీర్‌లో మైల్‌స్టోన్ లాంటి సినిమా 'శివ'. 1989లో థియేటర్లలో రిలీజైన ఈ మూవీ.. రాంగోపాల్ వర్మ అనే దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేసింది. ఓ రకంగా చెప్పాలంటే టాలీవుడ్ రూపురేఖల్ని ఈ చిత్రం మార్చేసిందని చెప్పొచ్చు. సౌండింగ్, సినిమాటోగ్రఫీని సరికొత్త పుంతలు తొక్కించిన ఈ చిత్రం.. తాజాగా రీ రిలీజ్ అయింది. ఇప్పుడు కూడా అద్భుతమైన వసూళ్లు అందుకుంది. అప్పట్లో రూ.కోటి రూపాయల బడ్జెట్ పెడితే రూ.4 కోట్ల వరకు వసూళ్లు వచ్చాయట. దీంతో ఈసారి రీ రిలీజ్ చేద్దామని ఫిక్సవడంతో దాదాపు రూ.2 కోట్లు పెట్టి ఇప్పటి టెక్నాలజీకి తగ్గట్లు డాల్బీ సౌండ్, 4కె విజువల్స్ తీసుకొచ్చారట. గత కొన్ని నెలలుగా ఈ పనంతా రాంగోపాల్ వర్మ దగ్గరుండి చూసుకున్నారట. గత కొన్నిరోజులుగా కొత్త సినిమాలానే దీనికి కూడా ప్రచారం చేశారు. నాగ్, వర్మ కలిసి మీడియాతోనూ మాట్లాడారు. అలా థియేటర్లలోకి వచ్చింది. తొలిరోజు (నవంబరు 14) తెలుగు రాష్ట్రాల్లో మంచి రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రమంలోనే రూ.2.5 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ వారం 'కాంత' తప్పితే పెద్దగా చెప్పుకోదగ్గ మూవీస్ ఏం రాలేదు. బహుశా ఇదే 'శివ' రీ రిలీజ్ కలెక్షన్లకు కలిసొచ్చినట్లు ఉంది. మరి ఈ వీకెండ్ అయ్యేసరికి 'శివ' ఇంకెన్ని కోట్లు కలెక్షన్ సాధిస్తుందో చూడాలి?







# కపూర్ ఫ్యామిలీపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ.. ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ స్టార్ కుటుంబం కపూర్ ఫ్యామిలీకి సంబంధించి నెట్‌ఫ్లిక్స్ వేదికగా డాక్యుమెంటరీ సిరీస్ రాబోతుంది. బాలీవుడ్ దిగ్గజ నటుడు రాజ్ కపూర్ 100వ బర్త్‌డే సందర్భంగా 'డైనింగ్ విత్ ది కపూర్స్' అనే పేరుతో రూపొందిన ఈ ఫ్యామిలీ డాక్యుమెంటరీ నవంబర్ 21 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. ఈ డాక్యుమెంటరీలో కపూర్ కుటుంబానికి చెందిన అగ్ర నటులు రణ్‌బీర్ కపూర్, కరిష్మా కపూర్, కరీనా కపూర్ ఖాన్ తదితర ప్రముఖులు తమ కుటుంబ అనుబంధాలు, జ్ఞాపకాలు, బాల్యం గురించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకోనున్నారు. బాలీవుడ్ లెజెండ్, పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్‌ల వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఈ కుటుంబంలోని ప్రస్తుత తరం స్టార్స్ జీవిత విశేషాలు అభిమానులకు ఆసక్తికరంగా మారనున్నాయి.

## స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చిన శర్వానంద్



యంగ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం ఒక మంచి విజయం కోసమా ఎదురుచూస్తున్నాడు. శర్వా ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. డిసెంబర్ లో బైకర్ తో మెప్పించడానికి సిద్ధమైన శర్వా..సంక్రాంతికి నారీ నారీ నడుమ మురారీ సినిమాతో రానున్నాడు. ఇక బైకర్ సినిమా రిలీజ్ కు దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన శర్వా.. కాలేజ్ లను విజిట్ చేస్తూ స్టూడెంట్స్ తో మమేకమై సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా గచ్చిబౌలిలోని రిజోనెన్స్ కాలేజ్ ఫెస్ట్ కి ముఖ్య అతిధిగా విచ్చేశాడు. శర్వా రాకతో స్టూడెంట్స్ మరింత సందడి చేశారు. ఇక ఈ ఫెస్ట్ లో బైకర్ గురించిన విశేషాలను శర్వా స్టూడెంట్స్ తో పంచుకున్నాడు. అంతేకాకుండా స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ కూడా ఇచ్చాడు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా లేచి నిలబడాలని, తమ జీవితంలో నువ్వు ఏం చేయాలో.. ఏం చేయకూడదో ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని.. నిన్ను నువ్వు నమ్మితే సక్సెస్ అదే వస్తుందని తెలిపాడు.' నేను కొన్ని విషయాలు మీతో పంచుకోవాలనుకుంటున్నాను.

## బిజినెస్

# కుప్పకూలిన క్రిప్టో మార్కెట్

### యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్..
### ఆయన తర్వాత సీఈవో ఎవరు..?



ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ.. కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే.. జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

### వైద్య ప్రమాణాలను మెరుగుపర్చండి



అన్ని దవాఖానలు, బీమా సంస్థలు వైద్య ప్రమాణాలను మెరుగుపర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. దేశంలోని ప్రముఖ దవాఖానలు, ప్రధాన బీమా సంస్థల ప్రతినిధులతోపాటు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య క్లెయిమ్‌ల ఎక్స్చేంజ్‌ను వేగవంతం చేయడం, నగదురహిత క్లెయిమ్‌ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడటంతోపాటు, కామన్ ఎంపానెల్‌మెంట్ నిబంధనల్ని పాటిస్తూ ప్రామాణిక వైద్యచికిత్స ప్రోటోకాల్స్‌ను రూపొందించాలని ఆయా రిప్రజెంటేటివ్‌లకు నాగరాజు సూచించినట్టు శుక్రవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైద్య రంగంలో పెరుగుతున్న ఖర్చులు, ప్రీమియం ధరలపైనా చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఆరోగ్య సంరక్షణ సేవలు అందరికీ అందుబాటు ధరల్లో లభించేందుకు కృషి చేయాలని ఫైనాన్స్ మినిస్ట్రీ కోరింది. ఆరోగ్య బీమా పాలసీదారులకు పారదర్శక, ప్రభావవంతమైన సేవలు అందించాలని బీమా సంస్థలకు నాగరాజు సూచించారు. దవాఖానలు, బీమా సంస్థలు పరస్పర సహకారంతో పనిచేయాలని కూడా కోరారు.

క్రిప్టో కరెన్సీ గురించి తెలిసే ఉంటుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారుల్ని విశేషంగా ఆకట్టుకుంది. దీనిని భౌతికంగా అందుబాటులో లేని వర్చువల్ లేదా డిజిటల్ కరెన్సీగా చెప్పొచ్చు.ఇది పూర్తిగా ఎలక్ట్రానిక్ రూపంలోనే అందుబాటులో ఉంటుంది. సెంట్రల్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వాలు వంటి వాటి నియంత్రణలో కూడా ఉండదు. ఇది ఇంకా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. ఈ బిట్ కాయిన్ ధర గత కొన్నేళ్లలో విపరీతంగా పెరిగింది. భారత కరెన్సీలో చూస్తే గత నెలలోనే (అక్టోబర్ 6న) ఇది రూ. 1.10 కోట్లు కూడా దాటింది. అక్కడి నుంచి ఇప్పుడు భారీగా పతనం అవుతోంది. ఇవాళ శుక్రవారం రోజు కూడా ధర ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారు నష్టపోతున్నారని చెప్పొచ్చు. తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో బిట్ కాయిన్ ధర ఇవాళ 4 శాతానికిపైగా పడిపోయి లక్ష డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో (నవంబర్ 14 రాత్రి 8.30 గంటలకు) ఇది 95 వేల డాలర్ల స్థాయిలో కదలాడుతోంది. భారత కరెన్సీలో చూస్తే ఇది ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో రూ. 4 లక్షలకుపైగా తగ్గి రూ. 84 లక్షల స్థాయిలో ఉంది. అక్టోబర్ 6న గరిష్టాల దగ్గర్నుంచి చూస్తే ఇది ఏకంగా రూ. 25 లక్షలకుపైగా పడిపోయింది. మే నెల తర్వాత బిట్ కాయిన్‌కు ఇదే కనిష్ట ధర. అంటే 6 నెలల కనిష్టానికి పడిపోయిందని చెప్పొచ్చు. ఇక క్రిప్టో మార్కెట్లో చూస్తే అక్టోబర్ ప్రారంభం నుంచి ఏకంగా రూ. 450 బిలియన్ డాలర్లకుపైగా (రూ. 40 లక్షల కోట్ల వరకు) ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతకుముందు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్



రెండోసారి గెలిచిన తర్వాత బిట్ కాయిన్ ధర విపరీతంగా పెరిగింది. స్పాట్ బిట్ కాయిన్ ఈటీఎఫ్ ల నుంచి 278 మిలియన్ డాలర్ల నిధులు బయటికి పోవడం క్రిప్టో మార్కెట్‌పై ఒత్తిడి పెంచడంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గుముఖం పట్టింది. ప్రాఫిట్ బుకింగ్‌కు పాల్పడటం కూడా ధర భారీగా తగ్గేందుకు కారణమైంది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి మరో ప్రధాన కారణంగా నిలిచింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు తగ్గుముఖం పట్టాయి. రేట్ల తగ్గింపునకు మరికొంత కాలం పట్టొచ్చని ఫెడ్ అధికారులు కామెంట్స్ చేశారు. దీంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గింది. యూఎస్ ఈక్విటీ మార్కెట్లలో అస్థిరత సహా కీలక ఆర్థిక నివేదికలు ఆలస్యం కావడం వల్ల కూడా.. పెట్టుబడిదారులు ఎక్కువ రిస్క్ ఉండే ఆస్తుల నుంచి తమ నిధుల్ని ఉపసంహరించుకుంటున్నారు.

## డిజిటల్ డేటాకు మరింత రక్షణ..
# డీపీడీపీ నిబంధనలు నోటిపై చేసిన కేంద్రం

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సమాచారమే అత్యంత కీలకం. ఒకరి వ్యక్తిగత వివరాలు తెలిస్తే చాలు సైబర్ మోసగాళ్లు బురిడి కొట్టించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారు. పూర్తిగా డేటాపై ఆధారపడి జీవిస్తున్న ప్రపంచంలో వ్యక్తుల సమాచారానికి ప్రాధాన్యత ఇస్తూ కేంద్రప్రభుత్వం 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (డీపీడీపీ)'ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి శుక్రవారం ప్రభుత్వం నిబంధనలను విడుదల చేసింది. ఈ చట్టం చాలా కఠినంగా ఉండనుంది. వ్యక్తిగత సమాచారం లీక్ చేసిన కంపెనీలకు ఏకంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. తాజాగా నోటిపై చేసిన నిబంధనల ప్రకారం, దేశంలో 2 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఈ-కామర్స్ కంపెనీలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, 50 లక్షలకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు తమ యూజర్లు మూడేళ్లుగా లాగ్-ఇన్ అవ్వకపోవడం లేదా సేవలను ఉపయోగించకపోతే వారి వ్యక్తిగత డేటాను తొలగించాలని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. వారి వ్యక్తిగత డేటా తొలగిస్తున్నట్టుగా కంపెనీలు తమ యూజర్లకు 48 గంటల ముందు సమాచారమివ్వాలి. కంపెనీలు తాము ఏ డేటాను, ఎందుకు సేకరిస్తారనే విషయాన్ని యూజర్లకు స్పష్టంగా తెలియజేయాలి. స్పష్టమైన అనుమతిని పొందాలి. యూజర్లు ఎప్పుడైనా తమ అనుమతిని ఉపసంహరించుకునే వీలుంటుం ది. ఈ అంశంపై ఫిర్యాదు చేయాలనుకుంటే నలుగురు సభ్యులతో న్యూఢిల్లీ కేంద్రంగా ఆన్‌లైన్ ద్వారా పనిచేసే డేటా ప్రొటెక్షన్ బోర్డ్ (డీపీబీ)కి ఫిర్యాదు చేయవచ్చు. చట్ట ప్రకారం అవసరమైతే తప్ప, కంపెనీలు ఇకపై అవసరం లేనప్పుడు వ్యక్తిగత డేటాను తొలగించాలి. ఒకవేళ డేటా ఉల్లంఘన జరిగితే, కంపెనీలు యూజర్లకు, డీపీబీకి 72 గంటల్లోపు తెలియజేయాలి. డేటా లీక్ గురించి, దాని ప్రభావంపై వివరణ ఇవ్వాలి. యూజర్లు సురక్షితంగా ఉండటానికి తీసుకోవలసిన చర్యలను వివరించాలి.



## జడేజా జోరుతో సఫారీలు డీలా..
# తొలి టెస్టులో గెలుపు వాకిట భారత్!



ఈడెన్ గార్డెన్స్‌లో జతొలి టెస్టులో భారత్ పట్టుబిగించింది. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(4-29) స్పిన్ మ్యాజిక్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లు తోకముడవగా మ్యాచ్ టీమిండియా గుప్పిట్లోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యమే వచ్చినా.. స్పిన్ ద్వయం కుల్దీప్, జడ్డూలు తిప్పేయడంతో రెండో ఇన్నిగ్స్‌లోనూ పర్యాటక జట్టు ఆలౌట్ ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేయగా కెప్టెన్ తెంబ బవుమా(29 నాటౌట్) పోరాడుతున్నాడు. రెండోరోజు మ్యాచ్‌ను శాసించిన భారత్ మూడో రోజే జయభేరి మోగించడం ఖాయం. సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు గెలుపు వాకిట నిలిచింది. ఈడెన్ గార్డెన్స్‌లో స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో.. బౌలర్ల జోరుతో టీమిండియా పట్టుబిగించింది. ఓవర్ నైట్ స్కోర్ 37/1తో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌ను.. లెగ్ స్పిన్నర్ హర్మాన్(4-30) దెబ్బకొట్టాడు. అతడి విజృంభణతో ప్రధాన ఆటగాళ్లు పెవిలియన్ చేరగా.. దక్షిణాఫ్రికాకు 30 పరుగుల ఆధిక్యం లభించింది. దాంతో.. రెండో ఇన్నింగ్స్‌లో గొప్పగా ఆడి మ్యాచ్‌లో నిలవాలనుకున్న సఫారీలకు రవీంద్ర జడేజా(4-29) దిమ్మదిరిగే షాకిచ్చాడు. అతడికి చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్(2-12) కూడా తోడవ్వగా పర్యాటక జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి. మార్కో యాన్సెన్ జతగా తెంబా బవుమా(29 నాటౌట్) కాసేపు ప్రతిఘటించారు. కానీ, కుల్దీప్ ఓవర్లో పెద్ద షాట్‌కు యత్నించిన యాన్సెన్ స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో.. ఏడో వికెట్ కోల్పోయిన సఫారీ టీమ్ ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. వెలుతురు లేమి కారణంగా మరో పది ఓవర్లకు ముందు ఆటను నిలిపివేశారు.

**తొలి వికెట్‌కు 57 రన్స్**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్(23) ఎడెన్ మర్క్‌రమ్(31)లు ధనాధన్ ఆడుతూ భారత్‌పై ఒత్తిడి పెంచాలనుకున్నారు. తొలి వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని జస్ప్రీత్ బుమ్రా విడదీసి వికెట్ల వేటకు తెరతీశాడు. మొదట రికెల్టన్‌ను బౌల్డ్ చేసిన యార్కర్ కింగ్ ఆ తర్వాత.. మర్క్‌రమ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ తెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించాడు. 82కే మూడు వికెట్ల పడిన వేళ.. కుర్రాళ్లు టోనీ బ్రిట్జ్(24), ట్రిస్టన్ స్టబ్స్(15 నాటౌట్) సఫారీ టీమ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. అయితే.. ఈ జోడీని విడదీసిన బుమ్రా.. ఆ తర్వాత మరో రెండు వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాంసించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా టెయిలెండర్ల సాయంతో స్టబ్స్ జట్టు స్కోర్ రెండొందలు దాటించాలనుకున్నాడు. కానీ.. హర్మర్, కేశవ్ మహరాజ్(0)లను ఔట్ చేసిన బుమ్రా 159కేసఫారీల ఇన్నింగ్స్ ముగించాడు.

### రస్సెల్, పథిరన, డికాక్ వేలంలోకి..
### పది ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా ఇదే..!



ఐపీఎల్ పందొమ్మిదో సీజన్ రీటెన్షన్‌లో స్టార్ ఆటగాళ్లకు షాక్ తగిలింది. జట్టుకు భారంగా మారిన పలువురు మ్యాచ్ విన్నర్లను ఫ్రాంచైజీలు మొహమాటం లేకుండా వదిలేశాయి. బిగ్ హిట్టర్లు, పేసర్లను రిలీజ్ చేసిన పది జట్లు వేలంలో కొత్తవాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నా యి. కొన్నాళ్లుగా నమ్మకంగా ఆడుతున్న ఆండ్రూ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్‌ను కోల్‌కతా వద్దనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 11 మందిని పక్కన పెట్టేసింది. వీరిలో యువ పేసర్ క్వింటన్ మథీశ పథిరన ఒకడు. ఊహాగానాలకు తెరదించుతూ విల్ జాక్స్‌ను ముంబై ఇండియన్స్ అట్టిపెట్టుకుంది. ప్రస్తుతం ఏ ఫ్రాంచైజీ ఎవరిని పంపించేసింది? ఎవరి వద్ద ఎన్ని కోట్ల పర్స్ ఉంది? అనే విషయాలు మీకోసం.. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రేడింగ్ డీల్స్, ఆటగాళ్ల రీటెన్షన్ మునుపెన్నడూ లేనంత ఆసక్తి రేపుతోంది. కొన్ని సీజన్లుగా జట్టులో భాగమైన కీలక ఆటగాళ్లను రిలీజ్ చేశాయి ఫ్రాంచైజీలులు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్‌ను అట్టిపెట్టుకుంది. కానీ, స్పిన్నర్లు ఆడం జంపా, రాహుల్ చాహర్‌లను ఆరెంజ్ ఆర్మీ రిలీజ్ చేసింది. వేలానికి ముందే ట్రేడింగ్‌లో శార్దూల్ ఠాకూర్ ను లక్నో సుంచి రూ.2 కోట్లకు కొన్న ముంబై.. గుజరాత్ నుంచి రూ.2.6కోట్లకు షెర్ఫానే రూథర్‌ఫోర్డును దక్కించుకుంది. విల్ జాక్స్‌ను రీటైన్ చేసుకున్న ముంబై నలుగురు విదేశీ క్రికెటర్లను సాగనంపింది. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీ వద్ద రూ.2.75 కోట్లు ఉన్నాయంతే. ఐపీఎల్‌లో దిగ్గజ టీమ్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ అత్యధికంగా 11 మందిని వేలానికి పంపించనుంది. వీరిలో.. న్యూజిలాండ్ ద్వయం రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వేలతో పాటు విజయ్ శంకర్, దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠిలను వదిలేసింది. ట్రేడ్ డీల్ ద్వారా రాజస్థాన్ నుంచి సంజూ శాంసన్‌ను కొన్న సీఎస్కే.. బదులుగా రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చేసింది. డిసెంబర్ 16న జరుగబోయే వేలానికి రూ.43.4 కోట్లతో వెళ్లనుంది చెన్నై. ఎప్పుడు ఎలా ఆడుతాడో తెలియని గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ వదిలేసింది. అతడితో పాటు జోష్ ఇంగ్లిస్, . ఇప్పుడీ ఫ్రాంచైజీ పర్స్‌లో రూ.11.5 కోట్లు ఉన్నాయి.

## స్పోర్ట్స్

### ఒక్క ఛాన్స్ ప్లీజ్: గిల్‌ను
### బతిమిలాడిన సిరాజ్.. కట్ చేస్తే..



టీమిండియా స్వదేశంలో సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా ఇరుజట్ల మధ్య శుక్రవారం తొలి టెస్టు మొదలైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానం ఇందుకు వేదిక. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. భారత్.. సఫారీలను తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకే ఆలౌట్ చేసి సత్తా చాటింది. టీమిండియా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగగా.. మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు.. అక్షర్ పటేల్ ఒక వికెట్ దక్కించుకున్నారు. అయితే, బుమ్రా ఆది నుంచే అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకోగా.. హైదరాబాదీ పేసర్ సిరాజ్ మాత్రం ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నాడు. తొమ్మిది ఓవర్ల బౌలింగ్‌లో అప్పటికే 43 పరుగులు ఇచ్చేసిన సిరాజ్ మియా చేతికి ఆ తర్వాత బంతి రావడానికి చాలా సమయమే పట్టింది.

ఒకే ఓవర్లో రెండు

ఎట్టకేలకు తను వేసిన పదో ఓవర్లో సిరాజ్ అద్భుతం చేశాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 45వ ఓవర్లో బంతితో రంగంలోకి దిగిన ఈ రైటార్మ్ పేసర్.. తొలి బంతికి కైల్ వెరెన్నె(16)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అదే ఓవర్లో నాలుగో బంతికి మార్కో యాన్సెన్(0)ను బౌల్డ్ చేసి తన ఖాతాలో రెండో వికెట్ జమచేసుకున్నాడు.

ప్లీజ్.. ఒక్క ఓవర్ వేసే అవకాశం ఇవ్వు

ఈ నేపథ్యంలో శుక్రవారం నాటి తొలి రోజు ఆట తర్వాత సిరాజ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ప్లీజ్.. ఒక్క ఓవర్ వేసే అవకాశం ఇవ్వు అని గిల్‌ను అడిగాను. అదే ఓవర్లో ఏకంగా రెండు వికెట్లు తీశాను" అని సిరాజ్ తెలిపాడు.

ఉమెన్ పవర్ ఉత్పత్తులు

అదే విధంగా బుమ్రా గురించి ప్రస్తావిస్తూ.. "వికెట్ తీయడానికి నేను ఇబ్బంది పడుతున్న సమయంలో జస్సీ భాయ్ వచ్చి.. స్టంప్స్ మీదకు బౌల్ చేయమని చెప్పాడు. ఎల్బీడబ్ల్యూ కోసం ట్రై చేయమన్నాడు. బౌల్డ్ చేయడం.. క్యాచ్‌లు పట్టడం.. ఇలా వికెట్ తీయడానికి చాలా ఆప్షన్లు ఉన్నాయని.. నన్ను కేవలం బౌలింగ్ మీద మాత్రమే దృష్టి పెట్టమని చెప్పాడు" అని సిరాజ్ పేర్కొన్నాడు. తాను నిరాశకు గురైన వేళ బుమ్రా తనలో ఆత్మవిశ్వాసం నింపాడని తెలిపాడు. కాగా.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ మొత్తంగా 12 ఓవర్లు బౌల్ చేసి 47 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు కూల్చాడు.

స్వల్ప ఆధిక్యం

కాగా తొలిరోజు సౌతాఫ్రికాను 159 పరుగులకు ఆలౌట్ చేసిన టీమిండియా.. శుక్రవారం ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఈ క్రమంలో శనివారం నాటి రెండో ఆటలో భాగంగా 189 పరుగులకు ఆలౌట్ అయి.. ముప్పై పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించింది. భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ 39 పరుగులతో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI :**TEL TEL / 2023/ 84132